Reg. No. 1118.

విడివత్రిక అణా

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Vol. 30. ANDHRA PATRIKA, MADRAS. Tuesday, 4-1-1944 No. 2

315904

రాయలసీమకు మోక్షంలేదా?

పుణ్యకాలమంతయు 'ప్లాను'లతో వెళ్లబోసిన లాభమేమి

[శ్రీ పప్పూరి రామాచార్యులుగారు]

రాయలసీమ ఆర్థికదుస్థితిని తొలగించు విషయమున అధికారులు 'ప్లాను'లు గీయుటతో కాలము గడుపుచున్నారనియు, కార్యాచరణకు గడంగుట లేదనియు విమర్శించుచు అనంతపురంనుండి శ్రీ పప్పూరి రామాచార్యులుగారు మాకిట్లు వ్రాయుచున్నారు.

రాయలసీమ జిల్లాలకు ఈ సారి వచ్చినంతటి క్షామము 20 వ శతాబ్దిలో ఇదివరకూ రాలేదు. అనంతపురము మండలమున ఈ నెలలో అన్ని చోట్లను ఫ్యామిన్ క్యాంపులు తీసివేయబడినవి. ఇందువల్ల దేశము సుభిక్షమైనదని యెంచ వీలులేదు. తాత్కాలికముగా క్షామబాధ కొంత నివారణయైనదిగాని అది ద్వారముకడనే నిలిచి తొంగిచూచుచున్నది. మూడు నాల్గు మాసములలోనే మరల పరిస్థితి విషమించునట్లు తోచుచున్నది.

నివారణ ప్రయత్నములు

క్షామబాధితులను పోషించు నిమిత్తము ప్రభుత్వమువారు లక్షలకు ఖర్చుపెట్టినారు. కూలీలతో కంకర కొట్టించి రోడ్లు వేయించినారు. ఉద్యోగేతర సంఘములును కడు ప్రయాసపడినవి. కాటక పీడితుల కొంతమందితో వస్త్రదానము చేయించినవి. దేశభక్త కొండా వెంకటప్పయ్య పంతులుగారు ఇకనూ ఈ జిల్లాలోనే సంచరించుచు 'పూర్ డిపో'లు స్థాపించి బీదలకు చౌకగా ధాన్యం లభింపచేయుచున్నారు. ఈ వ్యయ ప్రయాలన్నియు తాత్కాలిక బాధా నివారణమే గాని శాశ్వతమైన క్షామనివారణ కాజాలదు. వర్షముపై జీవనమున కాధారపడినన్నాళ్లు ఈసీమకు క్షామము తప్పదనుట నిజము.

నీటి వసతులు

కడచిన శతాబ్దములో తలపెట్టిన తుంగభద్రా ప్రాజెక్టు ఇంకనూ కొనితమునిమీద నే యున్నది. నీటిసంపకమునకు వివిధరాష్ట్రములకు వంతులు కుదురక సంప్రతింపులమధ్య కాలహరణ మగుచున్నది. క్షామకూలీలచే కొన్నికొన్నిచోట్ల మూడు నాల్గు మైళ్ల పొడవు మంటికాలువలు త్రవ్వించినారన్న మాత్రమున అది ఒక ఊరట కాదు. ఆ నష్టింతపురమండల పుష్టిని చూచిన ఏ ఒకటి రెండో తప్ప చాలచెరువులకు నీటి సప్లయి చాలక వరిపంట పెట్టలేదని స్పష్టమగుచున్నది. పెన్నానదికి ఎత్తయిన ప్రదేశములనుండి అక్కడక్కడి కాలువలు త్రవ్వించిన మండలములోని అనేక పెద్ద చెరువులు నింపవచ్చునని ఇరిగేషన్ కమిటీవారు 20 సం॥ క్రిందటనే సలహాచేసియుండిరి. పెన్నేరు-కుముద్వతీ ప్రాజెక్టు అంతయు సిద్ధమై పని ప్రారంభింపవలసిన సమయమున గవర్నమెంటువారు యుద్ధానంతరమువరకు ఈపని ఆపివేసినట్లు తెలిసినది. ఇప్పుడు గండికోట-ప్రాజెక్టునకు ప్లానులు గీయుచున్నారట. ప్లానింగు అనగా కార్యనిర్వహణమని ఇతర దేశములలో అర్థము. మన దౌర్భాగ్యదేశములో ఆ పదమునకు ఊహా పోహలని మాత్రమే కనబడుచున్నది. ఈస్థితిలో ఈసీమకు మోక్షము లేదని తోచుచున్నది.

పరిశ్రమలు

పరిశ్రమ లన్నవో, ఈ సీమలో పట్టుపురుగు పెంయుమందికి పనికల్పించునట్టివి లేవనియే చెప్పవచ్చును. ఎన్నో వేల ఎకరములు ప్రత్తి ఈ సీమలో పండింపబడుచున్నది. దానికి వడికి వస్త్రములు నేయించు మిల్లులేదు. లక్షల ఎకరములు వేరుసెనగ పండుచున్నది. చాలమటుకు పండినదంతయు ఎగుమతియే. దానితో నూనె, వనస్పతి, సబ్బులు, బిస్కత్తులు ఎన్ని తయారు కాగూడదు? ఇంక గృహపరిశ్రమలకు ఎన్నో ఆధారములుకలవు. గాజు, నార, కాగితములు, చర్మపు పనివస్తువులు. సిమెంటు తయారుచేయుటకు ఈ ప్రాంతమున చక్కని అవకాశము కలదగ తెలిసినది. ఈ పరిశ్రమలకు పూనుకొనుటకు ప్రభుత్వ ఆదరణ అవసరము.

రాయలసీమ ఆర్థికాభివృద్ధి సంఘం

ఈ అవకాశము లన్నిటిని ఉపయోగింపచేయు సంకల్పముతో ఫామిన్ కోడు రివిషన్ కమిటీవారు సూచించిన మేరకు 1944 ఏప్రిలు నెలలో "సీడెడ్ డిస్ట్రిక్ట్స్ ఎకనామిక్ డెవలప్‌మెంటు బోర్డు" అను సంస్థ ఒకటి స్థాపింపబడెను. సభ్యులను ప్రభుత్వమే నియమించినది. కాని కార్యస్థానము మద్రాసులో నున్నది. ఆయా ప్రభుత్వశాఖల అధికారులనుండియును, జిల్లాఅధికారులనుండియు. రాయలసీమ అభివృద్ధికి కావలసిన సలహాలను సేకరించుటలోనే ఈ రెండున్నర సంవత్సరములును గడచినట్లున్నది. ఒకొక రు ఒకొక సలహాచేయుదురు. ఈ పద్ధతిలో కార్యము జరుగుచున్నట్లుండునేగాని ఫలము మృగ్యము. సంఘకార్యదర్శి అప్పుడప్పుడు మారుచుండుటచే ఒకరి అభిప్రాయము మరియొకరిక కిట్టక పాతని మూలబడును.

మద్రాసు రేడియో ఆంధ్రులకు మాత్రమే

సంక్రాంతినాడు సభలు జరిపి తీర్మానాలు చేయవలెను

ఆంధ్రమహాసభ కార్యదర్శి విజ్ఞప్తి

ఆంధ్రమహాసభ జనరల్ కార్యదర్శి శ్రీ గా. హరిసర్వోత్తమరావుగారిట్లు వ్రాయుచున్నారు:—

శ్రీశార్వరిమములో 1943 డిసెంబరు 19 వ తేదిన సమావేశమయిన స్థాయిసంఘసభవారు ఈ క్రిందిరీతిని తీర్మానము చేసిరి.

"మద్రాసు రాజధానియందు తమిళులకు ప్రత్యేకముగా తిరుచునాపల్లి బ్రాడ్‌కాస్టింగు (రేడియో) స్టేషను ప్రత్యేకింపబడియున్నది గాన మద్రాసురేడియో బ్రాడ్‌కాస్టింగు స్టేషనును ఆంధ్రులకు ప్రత్యేకించుట ప్రభుత్వమువారి విధ్యుక్తధర్మము."

మలయాళ సోదరులకు తిరుచునాపల్లిలోను కర్ణాటకసోదరులకు మద్రాసులో అవకాశ లిప్పించవలసినట్లు అభిప్రాయపడుచు సంక్రాంతి పండుగనాడు అఖిలాంధ్రదేశమందున్న ప్రాంతములు, జిహరంగసభలు జరిగినవి. తీర్మానమును చేసి, ఆంధ్రమహాసభ కార్యాలయమునకును, ప్రభుత్వము వారికిని పత్రికలకును పంపులాయనట్రీ కాకినాడ సభలో కోరబడినది. ఆంధ్రులకు రేడియోప్రోగ్రాముల విషయమున కలిగే కొరతలను ఆంధ్రమహాసభవారు గవర్నరుగారికి కూడ నివేదించినారు. గట్టిగా ప్రజాభిప్రాయము వ్యక్తము చేయుటకై తీర్మానమును ఆంధ్రలోకమంతట ఆమోదింపవలెను.

వెద్దాపురంలో హిందూ మహమ్మదీయుల సమ్మేళనము

వెద్దాపురం, జనవరి 2:—

ఈ సంవత్సరం మహమ్మదీయులకు మొహరంపండుగయు, హిందువులకు ముక్కోటి ఏకాదశియు కలసివచ్చినది. ప్రతి సంవత్సరము లాగనే శ్రీ వెంకటేశ్వర సమాజమువారు దశావతారములు వేయించుచు హరికథలు, వీణకచేరీలు వగైరాలు ఏర్పాటు చేసివున్నారు. ఊరేగింపు విషయములో శ్రీనిరోగి సుబ్బారావుగారున్న శ్రీ జనాబ్ డాక్టరు కరీంసాహెబు బహదూర్ వగైరాలు కలసి హిందువుల ఊరేగింపులకు ఆటంకములు లేకుండగా ఏర్పాట్లుచేసి జరుపుచున్నారు. ఈ విషయములో ఈ గ్రామ మహమ్మదీయ ప్రముఖులు చూపిన ఔదార్యము ప్రశంసనీయము.

సూచనలు

కాబట్టి ప్రజలతోకలసి వారి అక్కరలను కనుగొని వెంటవెంటనే పనిచేయించవలె సౌకర్యములేదు. కాన రాయలసీమ ఆర్థికాభివృద్ధి సంఘము మద్రాసునగరమునుండి తిరిగివచ్చి రాయలసీమలోని ఏదేనొక కేంద్రములో స్థానము కల్పించుకోవలెను. కేవలము అధికారుల ఆలోచనలతోనే సృష్టిపడక సంఘకార్యదర్శి స్వయముగా తిరిగి ప్రజల అక్కరలను అభిప్రాయములను తెలుసుకొనవలెను. పనులు త్వరగా సాగింపవలెను. వ్యవసాయమునకు అనుకూలించు పనుల వివరము లన్నియు ప్రభుత్వమునకు తెల్పి ప్రభుత్వమును ఒత్తిడిపెట్టి బడ్జెట్టు కాకపోయినను పూనుకొనునట్లు చేయవలెను. ఈ జిల్లా కేవలము వ్యవసాయముమీదనే గాక ఇతరపరిశ్రమలమీద ఆధారపడకతప్పదు. పారిశ్రామికసంస్థలు అనేకములు స్థాపించ ప్రయత్నపడవలెను. ప్రభుత్వము కూడ ఈ సంస్థలలో భాగరులుగా చేరి శ్రద్ధనైకొనవలెను. ఒక సిండికేటువంటి సంస్థను స్థాపించి ఎన్నడో యెప్పుడో అనక వీలైనంత త్వరలో కార్యారంభమునకు దిగవలెను. యుద్ధానంతర అభివృద్ధికార్యములలో రాయలసీమాభివృద్ధి ప్రధానకార్యముగా రిజిస్టరు చేయించుకొనవలెను.

ఈ కార్యాచరణమునకు ప్రభుత్వము ముందుపడవలెను. డెవలప్‌మెంటు బోర్డును మద్రాసునుండి రాయలసీమలోని పట్టణములలో నొకచానికి మార్చివలెను. దాని ఉద్యోగులను పలుమారు మార్చక కనీసము అయిదారు సంవత్సరములైనను అనవలసే పనిచేయునట్లు చూడవలెను. ప్రతితాలూకా కొకటివంతున నైన స్థానికసంస్థలను ఏర్పరచి వారి అక్కరలను గమనించి ఆలోచనలు తీసుకొనవలెను ఎంతకాలము వేచినను కాగితములపై ప్లానులు వ్రాయించుపద్ధతి మానుకొని కార్యారంభమునకు త్వరితముగా పూనుకొనవలెను.

రాజకీయ సమస్య పరిష్కారమైతేగా? ఆర్థిక సమస్యలు పరిష్కారం కావు

నాయకులను విడుదలచేసి సౌమ్యవాతావరణం ఏర్పరుప వలెను

వేవెలుప్రభువుకు డా. ముఖర్జిగారి హితము

లాహోరు, జనవరి 3.—

అ. భా. హిందూమహాసభ అధ్యక్షులు డాక్టరు శ్యామప్రసాద ముఖర్జిగారు పత్రికాప్రతినిధులతో ముచ్చటించుచు భారత రాజకీయ సమస్య పరిష్కారమైనగాని దేశపు ఆర్థికసమస్యలను పరిష్కరింపకాదనియు ఇందులకు వేవెలు ప్రభువునాయకులను విడుదలచేసి సౌమ్యవాతావరణమునకు లుగజేయవలయుననియు సూచించుచు ఇట్లుచెప్పిరి:

దేశంలో ఏర్పడిన ఆహారసమస్యలను గూర్చి రాజకీయ వ్యవహారములయందు నవ్వులాటలుగా మాటలాడుచుండుట అక్రమము. దేశంలోని రాజకీయ ప్రతిష్టంభన తొలగిపోయిననే తప్ప ఆర్థికసమస్యలు పరిష్కారము కాజాలవు.

బెంగాలు రాష్ట్రములోని పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. అచటి జనుల దురవస్థలను తొలగించి వారిని ఉద్ధరించడం అత్యంతావశ్యకమైనదియు నున్నది. ప్రభుత్వమున్నూ ప్రజాప్రతినిధులున్నూ ఏకీభవించి పరస్పరంగా తోడ్పడి పనిచేసిననే తప్ప యీ దురవస్థలను తొలగింప సాధ్యము కాదు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య నున్న వైమనస్యము తొలగిననే తప్ప పరస్పర సహకారము సాధ్యము కాదు.

రాజప్రతినిధికి హితము

అట్టివైమనస్యమును తొలగించుటకొరకై రాజకీయనాయకులను జెయిళ్లలో నుండి వైస్రాయి విడుదలచేయవలెను. రాజకీయ ప్రతిష్టంభనమును తొలగించుటకు వైస్రాయి గట్టిప్రయత్నము చేయవలెను. అప్పుడు పరస్పర విశ్వాసము సహకారభావము ఏర్పడి ఆహారసమస్యకూడా పరిష్కారము కాగలదు.

బెంగాలులోని ప్రజలక్షామబాధను తొలగించుటకు వేవెలుప్రభువు స్వయంగా కొంత శ్రద్ధవహించి పనిచేయుచున్నాడు. అచట గ్రామాలలో మిలిటరీ అధికారులు కూడా యీ క్షామనివారణకు తోడ్పడి పనిచేయునట్లుగా ఏర్పాట్లుచేసెను. కాని ఇటువంటి తాత్కాలికోపశమనములవల్ల గాని, దయాధర్మభిక్షలవల్లగాని కష్టాలు గట్టెక్కవు. కాబట్టి యీ వ్యవహారమును సరిదృష్టితో పరిశీలించవలెనని వేవెలుప్రభువుకు నేను మనవిచేస్తున్నాను. రాజకీయ సమస్యకున్నూ, యీ కాటకసమస్యకున్నూ అభేద్యమైన సంబంధం లేదనగలరా?

రష్యా-పోలెండు వివాదం

అమెరికా ఇంగ్లాండులు జోక్యం కలుగచేసికొనజాలవు

న్యూయార్కు, జనవరి 3.—

హెరాల్డు ట్రిబ్యూనుపత్రిక యిలా వ్రాయుచున్నది.

పోలెండుకు రష్యాకు మధ్య యేర్పడిన వివాదములయందు అమెరికాగాని, ఇంగ్లాండుగాని జోక్యము కలుగజేసికొనజాలదు. ఉభయరాజ్యాలకు గల హక్కులనుగూర్చి ప్రజాభిప్రాయమును గమనించుటకై వోట్లు గైకొనుటవల్ల ప్రయోజనము లేదు. లేదా ఉభయరాజ్యాల ప్రభుత్వములకు విజ్ఞాపించుటవల్ల కూడా ప్రయోజనం లేదు. ఒక్కవిషయము మాత్రము నిశ్చయము. పోలెండురాజ్యంలో రష్యనుజాతియొక్క సంస్కారమే వాదు కొనియున్నది. ఆర్థికముగా కూడా రష్యాకు ఆక్కడ పలుకుబడి ఉండవలెను. రష్యాను తనహద్దులలో తానే ఉండవలెనని అమెరికాగాని, బ్రిటనుగాని రష్యాను నిర్బంధించజాలవు. ఒకవేళ రష్యనులు తమకు తామే పెద్దలై నిర్లక్ష్యంగా రష్యా పరిహద్దులను కూడా దాటి పోలెండులోనికి కూడా ప్రవేశించేయెడల, పశ్చిమ రాజ్యాలవారికి రేమ్ వ్యవహారాలతో ఏవిధమైన సంబంధ ఉండకూడదన్నట్లుగా రష్యనులే పశ్చిమ రాజ్యాలవారిని దూరంగా తొలగద్రోసినవారగుదురు.

ఒక గోబెల్సు ఒక హిట్లరు ఖైదీలుగా పట్టువడిరి

లండను, జనవరి 3:—

గోబెల్సు అనే పేరుగల ఒక జర్మను సైనికుడు ఇటలీలో పోరాడుచున్న అమెరికను పంచమసైన్యమునకు ఖైదీగా పట్టబడెను. ఇతడు జర్మను ప్రభుత్వ ప్రచారశాఖా మంత్రి యగు గోబెల్సుకు బంధువు కాడు. ఇదివరలో హిట్లరుకు బంధువు కానట్టియు, హిట్లరు అనే పేరుగల జర్మను సైనికుడు ఇటలీలో యుద్ధఖైదీగా పట్టువడియుండెను.

త్వరలో జర్మనీ సంధి ప్రార్థించునా?

విమానదాడుల ఫలితం

లండను, జనవరి 4:

మిత్రమండలి సైన్యములు భూయుద్ధములో జయించి జర్మనీని ఆక్రమించులాగానే జర్మను సేనాధిపతులు సంధి ప్రాధేయపడుదురనియు, రష్యను సేనలయొక్కయు, ఇతర మిత్రమండలి సైన్యములయొక్కయు అభిప్రాయమిదియు న్యూస్ క్రానికిల్ పత్రికలో ఏ. కమ్మింగ్సుగారు వ్రాయుచున్నారు. అవకాశముండుటచేత, జర్మనీవారి సన్నాహమును అణచివేయుటకు మిత్రులివారు ప్రచండమగు విమాన దాడులు చేయుచు ఎంత అవసరమో ఆయన తనవ్రాతలందు స్పష్టము చేయుచున్నాడు.

బ్రిటను వైఖరికి అసమ్మతి

లండను, జనవరి 3

భారతదేశమునకు విషయమై బ్రిటను అవలంబించుచున్న వైఖరిని మార్చవలెనని లండనులో జరిగిన యూనివర్సిటీ కాంగ్రెసు వార్షిక సభవారు కోరిరి. రేడియో విషయమై ప్రభుత్వమువారు అవలంబించుచున్న అభివృద్ధి నిరోధక విధానమును సభవారు అసమ్మతి తెలిపిరి. ఎమెరీని ఉద్యోగమునుండి తొలగింపవలెననియు, భారత నాయకులను విడుదల చేయవలెనని కోరిరి.

వివిధప్రాంతాలపై ఆధిపత్యం

మిత్రరాజ్యాలు పంచుకున్న విధం

లొలారెడో, జనవరి 3:—

"రాకీమౌంటెను న్యూస్" అనే అమెరికను పత్రికకు అమెరికా సెనెటరు, ఇ. సి. జాన్‌సన్ గారిట్లు వ్రాసిరి:—

యుద్ధానంతరం యూరోపుఖండంలోని స్వేచ్ఛారాజ్యాలు ఎవరెవరికి ఆశ్రితరాజ్యాలుగా ఉండవలెనో, ఎవరి పలుకుబడిలో నుండవలెనో మిత్రరాజ్యాలవారు యీ క్రిందిరీతిగా విభజించుకోగలరు. అమెరికాకు రాజ్యాధిపత్యము అవసరంలేదు. కాని, భారీప్రమాణంగా ప్రపంచమంతటను ఇనుపు వ్యాపారాధిపత్యము కావలెనని కోరుచున్నది. వ్యాపారప్రపంచ సామ్రాట్టుగా నుండవలెనని అమెరికా కోరుచున్నది.

బాల్టిక్కు రాజ్యాలు, ఉత్తరబాల్కను రాజ్యాలు, పోలెండు, జెకోస్లోవేకియా, జర్మనీ, ఫ్రాన్సు—ఇవి రష్యా పలుకుబడిలో నుండగలవు.

నార్వే, హాలెండు, బెల్జియం, డెన్మార్కు వాటి కాలనీలుసహా, స్పెయిను, ఇటలీ, గ్రీసు యీ రాజ్యములన్నియు బ్రిటిషువారి ప్రాబల్యముక్రింద నుండగలవు. సామ్యవాదమును బ్రిటిషువారు (కమ్యూనిజమును) ప్రతిఘటించుచునే యుండవచ్చును. అయినప్పటికీ, స్టాలినుతో సఖ్యంతో సహకారమువర్ధచునే యుందురు.

జపానుకు ఇతరరాజ్యప్రాంతాలు లేకుండా, జపానులంకమాత్రమే మిగిలియుండునట్లుగా చేయడమగును.

చైనారాజ్యము స్వతంత్ర ప్రజాపరిపాలిత రాజ్యముగా నుండును. తన రాజ్యములో వ్యాపారము చేసికొనుటకు తెల్లజాతులవారికి కొన్ని సౌకర్యసదుపాయములను కలుగజేయవలసినదిగా ప్రోత్సహించడమగును. ప్రాచ్యఖండదేశాలలో ఇంగ్లాండు, రష్యా, అమెరికాలు ఒకవిధమైన పెద్దరికమును వహించును.

కాంగ్రెసువారు జపానుకు సముఖులు కారు

డా॥ ఖాన్‌సాహెబుగారితో సంప్రదింపు

లాహోరు, జనవరి 3:—

కాంగ్రెసువారు ఆగస్టుతీర్మానాన్ని ఉపసంహరించాలని చెప్పేవారు బ్రిటిషు ప్రభుత్వం ఉప్పు తినేవాళ్లే యని పశ్చిమోత్తర పరిహద్దు రాష్ట్ర మాజీ ప్రధాని డా॥ ఖాన్‌సాహెబుగారు పత్రికా ప్రతినిధుల సంప్రదింపులో అభిప్రాయం తెలిపిరి.

కాంగ్రెసువారు జపానుపట్ల అభిమానం కలవారనే ఆరోపణ అబద్ధమనిన్నీ, కాంగ్రెసును బెదిరించుట కట్టి ఆరోపణలు ప్రభుత్వం చేస్తున్నదనియు డా॥ ఖాన్‌సాహెబుగారు చెప్పారు. కాంగ్రెసు నిజముగా సామ్రాజ్యతత్వానికి బద్ధవిరుద్ధము. జపాను కూడా సామ్రాజ్యకాంక్షగల దేశమే యనుటచే కాంగ్రెసువా రెన్నటికి జపానుకు సముఖులుకారు. భారతదేశంలో కమ్యూనిస్టు ప్రభుత్వం వస్తుందని మహాత్ముడుకూడా పెద్ద కమ్యూనిస్టుఅని వారు చెప్పారు.

కలకత్తాలో చావులు

కలకత్తా, జనవరి 3:—

నిన్న కలకత్తా ఆసుపత్రులలో 11 నిరుపేదలకు గోసులు చనిపోయారు. 19 మంది కొత్తగా చేరారు. 9 మంది ఆసుపత్రులు వదలిపెట్టారు.

ఆంధ్రా

బలిష్టమైన భాగములు.

నూనె చాలహెచ్చుగా యిచ్చును.



ఇంతవరకు యే ఎక్సుపెల్లర్సులోను వుపయోగించనట అమర్చబడినందున చులకనగా నడవడమే కాకుండా తీసుకొని హెచ్చుపని యిచ్చును. బివిల్ వీల్సు

ఎక్సుపెల్లర్సు బెజవాడ స్టాకునుంచి వెంటనే

మాన్యుఫ్యాక్చరర్సు

డైమండు మెషినరీ మాన్యుఫ్యాక్చరింగ

సోల్ డిస్ట్రిబ్యూటర్సు:

ఆంధ్రా యింజనీరింగు కం

ప్రొప్రయిటరు:—సి. వి. రెడ్డి,

ఉత్పత్తి పరిశ్రమలలో వైశ్యులకు స్థానం

మైసూరు సంస్థాన ఆర్యవైశ్య యువజన మహాసభలో అధ్యక్షుని ఉద్బోధ

చింతామణి గ్రామంలో 5 వ తేదిన సమావేశమగుచున్న మైసూరుస్టేటు ఆర్యవైశ్య యువజనమహాసభ అధ్యక్షులు నెల్లూరు వాస్తవ్యులు శ్రీ కోట వెంకటరంగం శ్రేష్ఠిగారి అధ్యక్షోపన్యాసము నందలి ముఖ్యభాగము లీ దిగువ ప్రకటింపబడినవి.—

భారతదేశమందుంటు సంస్థానము లన్నిటిలో ఆదర్శసంస్థానము అని పేరుగాంచిన మైసూరుస్టేటులోగల వైశ్య సోదర సోదరీమణులకేకులను ఒకేసారి యిచ్చట కూడుటవలన మిగుల కన్నులపండువ గనుచున్నది.

కులసభలు

వృత్తులనుబట్టి, సంబంధ బాంధవ్యములనుబట్టి, కులము తేర్పడినవి. కులము లన్నియు అభివృద్ధి పొందినపుడే దేశముకూడ అభివృద్ధి గాంచగలదు, కులములయొక్క సౌఖ్యము, క్షేమము అని నివసించే దేశక్షేమము పై ఆధారపడియుండునటు మాత్రము విస్మరింపరాదు. అందుచేతనే ప్రతియొక్క కులము దాని మంచికొరకే దేశక్షేమం కోరవలసియుండును. చీడపురుగు చెట్టుప్రేళ్లనే తినివేయుచున్నపుడు కొమ్మలు పెరుగవు గదా! అట్టియెడ కొమ్మలపైనుండుపువ్వులు పండ్లు ఎటుల నిలువగలవు? కనుకనే ప్రజాక్షేమము దేశముపైనను, దేశక్షేమము ప్రజలపైనను ఆధారపడియున్నదని గ్రహించవలెను.

దేశ పరిస్థితి

ప్రస్తుతము మన దేశము విషమపరిస్థితులకు లోనైయున్నది. దేశవాసులకు అనేకులు వెఱసాలల బంధింపబడియున్నారు. వేగిరం పేర్లతో దేశసేవ అని చెప్పుకొనుచు దేశద్రోహము చేయుచున్న కొన్నిశక్తులు స్వచ్ఛలవిడిగ విహరించుచున్నవి. పవిత్రమైన మన మాతృభూమి యుద్ధరంగముగా మారనున్నది. ఈ ఘోరపరిస్థితుల నొక్కమారకువకులు సింహావలోకన మొనర్చినచో మనస్సు చలించును. యిట్టిస్థితిలో మన బాధ్యత యేమిటో ఆలోచించవలెను. దేశమందలి యువకు లందరు భిన్నభావముల విడనాడి, బలమునుకేంద్రీకరించి, దుష్టశక్తులను నాశనముచేసి, మన మాతృదేశమును, మా ప్రజలను రక్షించుకొనవలెను. నిన్నటియో కష్టములకోర్చి దేశస్వాతంత్ర్యమునకై పోరాడునట్టి సంస్థలకు వ్యక్తులకు సంపూర్ణ సహకార మొనర్చవలెను మన వైశ్యయువకు లెంతమాత్రము వెనుకంజ వేయక శక్తివంచనలేక ఈవిషయమున సహాయ మొనర్చుటకు ఉద్యుక్తులగుట మిక్కిలి అవసరము.

వైశ్యసంఘ లోపములు

మానవజాతి కంతకును శరీరబలము, మానసికబలము, ఆత్మబలము ముఖ్యములైనవి. మన మతమున ప్రమాణములైయుండు వేదములను, యితర శాస్త్ర పురాణములను అన్నింటిని శోధించినను తేలునది మూడుముక్కలే. (1) మన జీవితమును ప్రశాంతముగా చేసుకొనుట (2) మన మేలుకొఱకుగాని, సౌఖ్యము కొఱకుగాని, యితరులకు హానిచేయకుండుట (3) సృష్టిలోని ప్రతి ప్రాణికిని పీలైనంత సహాయముచేయుట, ఈ మూడు పద్ధతుల నాచరించిన మానవజాతికి మోక్షము కరతలామలకమని నా విశ్వాసము

మన వైశ్యసంఘీయులు మతముపేర, దేవునిపేర, ఆచారముపేర, చేసెడి అర్థరహితమైన కర్మలు, అపథ్యములైన పనులు గమనించిన మిక్కిలి విచారము కలుగనుండును. సమగ్రహములలో ఏ గ్రహమైనను వైశ్యులస్థజాచిన పండ్లు కొఱుకనుండును. కడకు వైశ్యగ్రహమైన బుధగ్రహమునకు కూడ మనయందు పక్షపాతము లేదు. ఇట్టి పరిస్థితులలో తగిన శాంతిచేయ దేగ్రహములు శాంతింపదనినువారికినమ్మక మేర్పడినది. వైశ్యులలో ఎవరు మరణించినా గోదాన మివ్వనిదే వైతరణీనడి దాటిపోలేరు. ఇక కూలియిచ్చి చేయించెడి పూజలు, సహస్రనామములు, కుంభాభిషేకములు, అర్థములేని వ్రతములు లెక్కయే లేవుగదా!

వ్యాయామము

ఆత్మబలమునకు ముందు సాధించవలసినది శరీరబలము, శరీరబలముయొక్క ప్రయోజనము లనేకములు. అదియే ధైర్యసాహసములకు పుట్టిల్లు. సంతోషమునకు తావు. సుఖమునకు ఉనికిపట్టు. జ్ఞానమునకు కాణాచి, ధైర్యసాహసములతో కూడిన ప్రజలే దేశమునకు కోటగోడల వంటివారు వారే దేశమునకు ఎనలేని సంపద.

మన వైశ్యులీ విషయమున యితర సంఘములకంటే వెనుకబడియుండుట మిక్కిలి విచారకరము. శరీరబలలోపముచేతనే అనేక అవమానములకు, హింసలకు గురియగుచున్నారు.

విద్య

విద్యజ్ఞానమునకు మూలము. జ్ఞానహీనుడు పసుతులుల్యుడని పెద్దలవాక్యము. సర్వజనులకు విదితమైన విద్యాలాభములను గురించి నేనెక్కువగ చెప్పబూనుకొనుటలేదు

విద్యాధికుడు దేశమునకు చేయూతనిచ్చి దేశముయొక్క ఆర్థిక పరిస్థితికూడ చాలవరకు ప్రజల విద్యమీదనే ఆధారపడియున్నది. దేశస్వాతంత్ర్యమునకై పోరాడు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఈనాడిట్లు వృద్ధిగాంచుటకు విద్యాభివృద్ధియే కారణమని తెలియని వారుండరు.

వైశ్యసంఘ మేనాడు వ్యాయామము, విద్య, అను రెంటిని రెండు కండ్లుగా భావించి వాటి యభివృద్ధికొరకు వంచనలేక ప్రయత్నించునో ఆనాడే సంఘ కల్యాణము కలిగి సంఘమందలి లోపములు సూటిగా చూచి పాళ్లు మాయమగునని యువకులు గుర్తించవలెను.

వృత్తి

వైశ్యులకు ముఖ్యవృత్తి వర్తకము. రానురాను వర్తకము చాలావరకు వైశ్యుల చేతనుండి జారిపోయినది. ఇంకను పోవుచున్నది. వైశ్యులే వర్తక శిఖామణులనువారు ప్రయూహ ఇంకను మనలో కొందరికి కలదు. వర్తకములో సారవంతమైన భాగమున్న ఎగుమతి దిగుమతి ఉత్పత్తి అట్టి రసవంతమైన భాగములు యూరోపియన్లు మన దేశమునలి నేట్సు మొదలగు ధనికవర్గముల పాలైనవి. ఎక్కువ ఆదాయమువచ్చు రబ్బరు, టీ, కాఫీ, మైకా మొదలైన పరిశ్రమలకు వైశ్యులు మిక్కిలి దూరమైయున్నారు. ఘనమగు ఉత్పత్తి పరిశ్రమలతో సంబంధములేదు. ఇక వైశ్యులకు మిగిలినది తరగరి వృత్తిరంగం వర్తకము, పిప్పివంటి భాగముతో మనము తృప్తిపడుచున్నాము. ఇప్పటికే మనవైశ్యులు అనేకులు దాస్యవృత్తి నవలంబించియున్నారు. ఇట్లే కొంతకాలమున్న మనమెన్నడు తలపనట్టియు, మనకు రుచించనట్టియు మార్పులు మనస్మృతిలో కలుగకమానవు. సముద్రములు దాటిపోయి ఓడలతో వ్యాపారము చేయుచుండిన మన పూర్వుల ధైర్యసాహసము లేమైనవి? మనలోవుండు ధనికులకు సులు వడ్డీకాసులతోనే తృప్తిపడుచున్నారు గదా! తరుణము మించకముందే రేవు పట్టణములందు వ్యాపారసంస్థల నెలకొల్పి, ఎగుమతి దిగుమతి వ్యాపారముల విరివిగా చేపట్టి కించుకొనవలెను. ఉత్పత్తి పరిశ్రమలలో సంబంధము కలుగచేసుకొనవలెను. సర్వమునకు మూలమైన ధనము సార్జించు విషయములందు యువకులు శ్రద్ధతీసుకొనకుండినచో మన సంఘమున కెంతో హాని సంఘటిల్లును.

స్త్రీలు

స్త్రీ గృహమునకు యజమాని. కుటుంబమునకు కంఠటికి ప్రాణాధారము. స్త్రీ లేని గృహము కళారహితముగ నుండునని వేరుగా చెప్పనిలేదు. బాలబాలికల విద్యకు, వారి యందు దుత్పన్నమగు గుణములకు, అభిరుచులకు, ఆరోగ్యమునకు తల్లియే కారణభూతురాలగుచున్నది. అట్టి భారమును వహించు స్త్రీకి విద్య యెంత అవసరమో యువకులూహించుదురుగాక!

వరకట్నమనునది స్త్రీలకు కంటకమైన విషయములలో నొకటి. ఆడబిడ్డలుగల తల్లిదండ్రుల మనోవ్యథ యువకులు ముఖ్యముగా గుర్తించవలెను. మన కులపెద్దలనేవలు చెప్పుచున్నారేగాని ఏకారణముల వలననో ఆచరించుట తక్కువగా నున్నది. అట్టితరి యువకులే కంకణముకట్టుకొని దానిని నిర్మూలించుట అత్యవసరము.

కులపత్రికలు

రాష్ట్రాంగములలో ఒకటిగా చెప్పబడిన పత్రికల ప్రాముఖ్యతను గురించి విశేషించి చెప్ప నక్కరలేదను కొందును. పత్రికలు ప్రజలలో చలనము పుట్టించగలవు. దేశమునకు తగిన మార్పును క్షణమున చేకూర్చగల శక్తి పత్రికలకు గలదు. పత్రికలు పరిపాలకులకు ప్రక్కలో బల్లెములవంటివి. ఇట్టి అసాధారణశక్తిగల పత్రికలు మన సంఘాభివృద్ధికి మిక్కిలి అవసరము. మన వైశ్యసంఘోన్నతికై పాటుపడు పత్రికల పోషించుట మన ముఖ్యవిధియై యున్నది.

తుదిమాట

యువకులు ముందంజవేసి కార్యసాధనము చేయగలరని ఉద్దేశ్యము, నమ్మకముండుటవల్లనే ఆర్యవైశ్య యువజన మహాసభ 17 సం॥ల క్రిందట ప్రత్యేకముగా స్థాపింపబడినది. యువకులకు సహజముగా గల పట్టుదలను జూపి, ఆశయములను, తీర్మానములను కార్యరూపమున బెట్టవలసినదే మన యువజనసభకు ప్రత్యేక స్థానముండగలదు. కనుక యువకులు బాధ్యతను చక్కగా గుర్తించి యువజన సభా గౌరవమును నిలబెట్టగలరని ఆశించుచున్నాను.

భారత శాస్త్రజ్ఞుల మహాసభ

1-వ పేజీ తరువాయి

శాస్త్రజ్ఞానాభివృద్ధి

పూర్వము పశ్చిమ ఖండములో శాస్త్రజ్ఞులను మంత్రగాండ్లని తలచుచు అనుమానముతో చూచుచుండిరి. కాని ఈ అనుమానములు తొలగి శాస్త్రజ్ఞాన మభివృద్ధియైనది ఇటీవల నది చాల శీఘ్రగమనమున అభివృద్ధియైనది. శాస్త్రజ్ఞులు కనిపెట్టిన విషయములను మనము యిమిడ్చుకోలేనంత శీఘ్రముగా నభివృద్ధియైనది దురదృష్టవశమున వారు కనిపెట్టిన విషయములు దుర్మార్గుల చేతులలో బడినవి. పండితుల పరిశోధనలవలన కలిగిన అనర్థములను తొలగించుటకు పండితులు సహాయము నేమనము గైకొనవలెను. ఈ ప్రపంచములో శాంతి యేర్పడుటకు వారి సహాయమునే మనము పొందవలెను. వారు కనిపెట్టిన దానిని సరిగా ఉపయోగించుకొనుచో ప్రపంచములో శాంతిసౌఖ్యములు నేర్పడును.

భారతదేశములో శాస్త్రజ్ఞానాభివృద్ధి

అత్యంత ప్రాచీనసాగరికత కాలవాలమగు భారతదేశమునకు శాస్త్రజ్ఞాన సంపర్కము యితర దేశములకంటె ఆలస్యముగానాకుక్కవగాను కలిగినది. ఈశతాబ్దములో కలిగిన మార్పులతో ప్రమేయములేకుండ పాతపద్ధతిలో జీవించువారు ఈ దేశములో నత్యధికసంఖ్యాకులు కలరు. భారతదేశ సృష్టి భౌతిక విషయములయందు గాక ఆధ్యాత్మిక విషయములందు లగ్నమైయున్నది. పాశ్చాత్యులు భారతదేశ ఆధ్యాత్మిక సంపదను తక్కువగాను, భౌతిక సంపదను హెచ్చుగాను గ్రహించినది చెప్పినను చెప్పవచ్చును. కాని ప్రపంచములో భారతదేశము సముచితమగు స్థానము నలంకరింపవలసినచో శాస్త్రజ్ఞానమువల్ల కలిగిన అభివృద్ధిని బాగుగా నుపయోగించుకొనవలెను. భారతదేశములో నసేక శాస్త్రజ్ఞులు పుట్టిరి; అనేకులు పుట్టనున్నారు. భారతశాస్త్రజ్ఞులు కనిపెట్టిన విషయములు యెల్లప్పుడు శాంతి సౌఖ్యములకు సాధనభూతములగానున్నవి. నవీన శాస్త్రజ్ఞానమును ప్రాచీన విజ్ఞానమును మేళవించుట చేత భారతదేశమునకు ప్రయోజనము మెండుగానుండును. శాస్త్రజ్ఞానాభివృద్ధికి భారతీయుల పరంపరాగతమగు దృక్పథము సహకారిగా నుండును.

భారతదేశంలో శాస్త్రజ్ఞానాభివృద్ధి

గత 25 సం॥ లలో భారతదేశములో శాస్త్రజ్ఞానము అపరిమితముగా వృద్ధియైనది అనేక క్రొత్త సంఘములు, క్రొత్త పత్రికలు, విశ్వవిద్యాలయములలోను, ప్రభుత్వములోను క్రొత్త శాఖలు యేర్పరుపబడినవి.

ఈ మహాయుద్ధములో యితర దేశములందువలె భారతదేశములో గూడ శాస్త్రజ్ఞానము అత్యంత ప్రాముఖ్యము వహించినది. సైనికుల ఆరోగ్యాభివృద్ధి కిది యెంతేని తోడ్పడినది. ఇందుకు నేను భారతశాస్త్రజ్ఞులకెంతేని కృతజ్ఞుడను. యుద్ధానంతర పునర్నిర్మాణమునకు గూడ అది చాల తోడ్పడగలదు. శాస్త్రజ్ఞానసహాయముతో భారతదేశ సహజ సంపత్తిని వృద్ధిచేసికొనవలసియున్నది. శాస్త్రజ్ఞానము మానవుల సుఖమునకు కారణభూతము కావలసియున్నది శాస్త్రజ్ఞానం మూలకముగా భారత పరిశ్రమలను, వ్యవసాయమును, ఆరోగ్యమును, సంపదను మొట్లు వృద్ధిచేయదగునో సభవారు విచారింపవలసియున్నది.

ప్రొఫెసర్ బోగు అధ్యక్షోపన్యాసము

అధ్యక్షోపన్యాసములో ఢిక్కా విశ్వవిద్యాలయ ప్రకృతి శాస్త్రపండితుడు ప్రొ॥ ఎస్. ఎస్. బోసుగారిట్లు చెప్పిరి.

శాస్త్రవిషయములలో ముందువలంబింపబడు కార్యక్రమము వివరింపబడునని మనలో చాలమంది తలచియుంటిమి. దేశావసరములను పండిత నెహ్రూగారు బాగుగా తెలిసికొనియుండిరి. ఆయన నాయకత్వమున మనము సమావేశమై భవిష్యత్ పునర్నిర్మాణముగూర్చి లెస్సగా విచారించియుంటిమి. ఈ చర్చల ఫలితము లిప్పుడు చాల ఉపయోగకరముగానుండెడివి. కాని నిరంతరముగా ఈ సమస్యలను విచారించు అవకాశము లేకపోయినది. నివేదికలలో చాల భాగము నాకు అందకపోవుటవల్ల ఈ చర్చల ఫలితము నిష్పక్షపాతముగా తెలుపజాలకున్నాను.

క్వాంటమ్‌థియరీ

నవీన ప్రకృతిశాస్త్రవిషయములను గూర్చియు, క్వాంటమ్‌థియరీనిగూర్చియు ప్రొఫెసర్ బోసుగారు వివరించిరి. ఈ 50 సంవత్సరములలో కనుగొనబడిన విషయములను ఆయన వివరించి, 'క్వాంటమ్‌థియరీ' మానవులకు ఆశ కలుగజేయుచున్నది. మానవులకు నూతన వైతన్యము కలుగజేయుచున్నది. ప్రకృతిని గ్రహించుటకు ఈ సిద్ధాంతము చాలతోడ్పడుచున్నది. ఈసిద్ధాంతమువల్ల యెంతో ప్రయోజనము కలిగినను అది కేవలము తాత్కాలికమను విషయము సర్వత్ర అంగీకరింపబడుచున్నదో అని చెప్పిరి.

ఇటలీయుద్ధం:

ఓర్టోనాకు ఉత్తరాన అష్టమసేన పోరాటం

పంచమసేనరంగంలో మాంద్యం

లండను, జనవరి 8:—

ఓర్టోనాకు వుత్తరాన కోస్తారస్తాన తీవ్రయుద్ధం సాగుతోంది. మిగతాచోట్ల వాన, మంచు, పెనుగాలి వుండటంవల్ల పేరుమాత్రమే జరుగుతోంది-అని నేటి మిత్రకార్యాలయ ప్రకటన తెలుపుతోంది.

ఏడియాటిక్‌కోస్తా రస్తాను అష్టమసేన ముందుకు తోసుకుపోతోంది. ఓర్టోనాకు ఉత్తరాన 180 అడుగుల ఎత్తు గుట్టచుట్టూ తీవ్రపోరాటం జరుగుతోంది. రెండురోజుల క్రితం అష్టమసేన వశమైన ఈగుట్టను ఎల్లాగైనా పట్టుకుందామని జర్మనులు తంటాలుపడుతున్నారు. అతిల్లినది చేరటానికి ఇదే చాలా ప్రధానమైన స్థలం. ఈరంగంలో అష్టమసేన ముందంజవేసిన సూచన లేమీలేవు.

కోస్తారోడ్డుబాటి లోపలకుపోతే పోరాటం అంతగా లేదు. గత 24 గంటలలోనే ఫిరంగులు మాత్రము కాల్చబడుచున్నారు పంచమసేన రంగంలో వేగచూచి రావటం తప్పితే చెప్పదగిన పోరాటమేలేదు.

మిత్రవిమానాలు శత్రుసప్లయి మార్గాలపై పన్న తీవ్రమైన దాడి సతిపినవి. టాగియు, వెంటెమిల్లియా, ఆర్మరిసాలళద్ద రైల్వే స్టేషను ప్రాంతముల బాంబులు వెయ్యబడెను. పెర్నిలో మంటలు కనిపించినయి. మిత్రవిమానాలు రెండు కనిపించటంలేదు.

ఈ పట్నాలు మార్సెయిల్సునుంచి జినోవాకు పోయే లైనుపై వున్నవి. పెర్ని ప్రధానమైన రైల్వేజంక్షను.

సందేశములు

సభవారికిని, చర్చిలు స్మట్సు గార్లు పంపిన సందేశములు చదువబడెను.

సర్ మారిసు గ్వయరు

సభను ప్రారంభింపవలెనని రాజప్రతినిధిని కోరుచు ఢిల్లీవిశ్వవిద్యాలయోపాధ్యక్షుడగు సర్ మారిస్ గ్వయర్ గారిట్లు చెప్పిరి:—

శాస్త్రజ్ఞాన విషయమున ప్రపంచములో యెవ్వరికిని తీసివోనిస్థితి యిదివరకే భారతదేశమునకు చేకూరినది. భారతదేశభద్రతకు క్షేమమునకు తోడ్పడుశక్తి భారతశాస్త్రజ్ఞులకుకలదు. భారతదేశమును సర్వతోముఖముగా అభివృద్ధిచేసి, దాని స్వరూపమునే వారు మార్చివేయు నవకాశము కలదు. అన్నిటికంటె కష్టతరమగు రాజ్యాంగ సమస్యనుగూడ వారు పరిష్కరింపవచ్చును. ఈ సభలో శాస్త్రజ్ఞులు సత్యదృష్టితో, నిష్పాక్షికముగా చేయు సమాలోచనలవల్ల ఈ సమస్యల పరిష్కారమునకు అంతరార్థన జరుగుననని ఆశించుచున్నాను.

నగరంలో బీదల వసతిగృహం

సర్ స్ట్రాతీగారు ప్రారంభోత్సవం జరిపారు

మద్రాసు, జనవరి 4:—

నిన్నటి సాయంత్రం కృష్ణాంపేటలో కార్పొరేషను బీదల వసతిగృహమును గవర్నరు అడ్వయిజరు సర్ డి. యస్. స్ట్రాతీగారు ప్రారంభించారు. పలుశాస్త్రులల్లు కమిషనరు హాజరైరి. పెనుక అంటువ్యాధుల ఆసుపత్రిగా నుండిన భవనం యిపుడు బీదల వసతిగృహంగా మార్చబడినది. అందు 50 పురుషులకు, 20 స్త్రీలకు 15 మంది పిల్లలకు తావు కలదు.

కమిషనరు పుల్లారెడ్డిగారు మాట్లాడుతూ కార్పొరేషనువారు యిట్టి వసతిగృహమును స్థాపించటానికి చాలాకాలమునుండి ప్రయత్నించారనియు, భిక్షుకాండ్ర అందరికి తగు సౌకర్యాలు కలుగజేసే సమస్య పెద్దదైయుండుటచే యింతమాత్రం ప్రారంభింపకల్గుట కొంత మేలేయని సర్ డి. యస్. స్ట్రాతీగారిని వసతిగృహమును ప్రారంభింపకోరిరి.

సర్ స్ట్రాతీగారు బీదల వసతిగృహం పారంభిస్తూ నిరుపేదలగు వికలాంగులు యుపలివారందరికి ఆశ్రయ మొసగి సహాయపడే పని విస్తారంగా జరుగుచు కష్టమేయైనను కార్పొరేషనువారు ప్రథమయత్నముగా యిట్టి వసతిగృహమును స్థాపించి నిర్వహింప పూనుట శుభదాయక మనిరి.

మేయరు డా॥ వ్యాసులుల్లా గారు వందనము లర్పించుటతో సభ ముగిసెను.

హైకోర్టులో సండే అబ్జర్వరు కేసు అప్పీలు

సండే అబ్జర్వరు కేసులో శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యంగారు దాఖలుచేసిన క్రిమినల్ అప్పీలును న్యా॥ కుప్పస్వామయ్యరుగారు మద్రాసు హైకోర్టులో నేడు విచారణకు తీసుకున్నారు

శ్రీ సి. రాజగోపాలాచారిగారు తెచ్చిన పరువు నష్టం కేసులో చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు సండే అబ్జర్వరు సంపాదకునికి రూ 1,000 జరిమానా విధించారు. శ్రీ బాలసుబ్రహ్మణ్యంగారే హైకోర్టులో తమ వాదాన్ని ప్రారంభించారు.

టెండరు నోటీసు

బెజవాడ మునిసిపాలిటీ

మచిలీపట్టణము - హైదరాబాదు రోడ్డుమీద రు 12,900/-లకు సిమెంటు కాంక్రీటు చేయుటకు 17-1-1949 వ తేదీ సాయంత్రం గం. 3 లలోపుగా, కమీషనరుగారికి చేరులాగున సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. వివరమైన స్పెసిఫికేషన్లు వగైరాలు యీఆఫీసునందు రు 2/- లు చెల్లించి తీసుకొనవచ్చును.

కమీషనరు,
బెజవాడ, 30-12-48.

లాహోరు హైకోర్టులో హెబియస్ కార్పస్ దరఖాస్తు

లాహోరు, జనవరి 8:—

లాహోరు కాంగ్రెసువాది శ్రీమతి షాసన్ దేవి దేశరక్షణ నిబంధన 26 క్రింద నిర్బంధింపబడి యున్నందున ఆమె తరపున ఈదినం లాహోరుహైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, న్యాయాధీశులు అబ్దుర్ రహమాన్ గార్ల ఎదుట అడ్వకేటు శ్రీ జీవనలాల్ కపూరుగారు హెబియస్ కార్పస్ దరఖాస్తు దాఖలు చేసిరి. ఇంతకుముందే దాఖలైన అట్టి ఆరు దరఖాస్తులు ఫుల్ బెంచి ముందర విచారణకు రానున్నవి. కావున యీ దరఖాస్తు విచారణను కూడా న్యాయమూర్తులు ఆపివుంచిరి.

—

హరిపూరులో వెంహారక అల్లరులు

పెషావరు, జనవరి 8:—

నిన్నటిరోజున హరిపూరులో శ్రీ గురు గోవిందసింగు జన్మదినము, మొహరం ఉత్సవాలు ఒకేసమయమున సంభవించినందున అల్లరులు జరిగి ముగ్గురు చంపబడుటయు కొంత ఆస్తి నష్టమగుటయు జరిగెను. అధికారులు వెంటనే తగుచర్య తీసుకొని అల్లరులను అణచిరి. రాష్ట్రీయ ప్రభుత్వం యీ విషయమున విచారణ జరుపనున్నట్లు తెలుస్తున్నది.

ఒక పరిశ్రమకు, యంత్రాలు ఎంత అవసరమో, కావలసిన ఉపకరణాలుకొనే బుద్ధిమంతురయిన డైరక్టరుకూడా అంతే అవసరం. నోలు, డలోహం, కొయ్య పరిశ్రమలలో తయారయిన అన్ని వస్తువులకూ ఆజాక్సువారి శ్రేష్ఠమయిన పూతే చిత్రిక సాధనాలను ఉపయోగించినట్లయితే మెరుగు ఎక్కువగా కనిపించును.

అజాక్స్

ప్రొడక్ట్స్ లిమిటెడ్

106, ఆర్మీనియన్ స్ట్రీట్

మద్రాసు.

ఫ్లింట్ (ఇసుక)
గార్నెట్
ఎమెరీ
అజాక్సెట్ వేఫరు
గుడ్డ
డిస్కులు
రోల్సు
బెల్టులు
టేపులు
వగైరా., వగైరా.

మేనేజింగు యేజంట్లు:

మురుగప్ప అండ్ సన్సు

దక్షిణ ఇండియాకు సోల్ సెల్లింగ్ ఏజంట్లు.

మార్షల్ సన్స్ అండ్ కో (ఇండియా) లిమిటెడ్.

పోస్టుబాక్సు నెం. 141 : : మద్రాసు.

A.S—K 10

శతమూలికాదిలేహ్యము. &
లోహభ్రకసిందూరము

సమస్తముఖ్యవ్యాధులకు రాజౌషధము. స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును. ఆంధ్రదేశమంతట మా బ్రాంచీలు కలవు. శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.

శ్రీ భుజంగ రావ్ వైద్యశాల, తాళ్లరేవు, తూర్పుగోదావరి.

కేరళ సోప్ యిన్‌స్టిట్యూట్,
కాలికట్.

(ప్రభుత్వ సంస్థ)

మేలురకము సబ్బులను దిగువ తెలిపిన టోకు ధరలకు యిచ్చుచున్నారు.

ఇన్‌స్టిట్యూటు నుండి సరిగా యిండియాలో యే స్టేషనునకైనను గుడ్సు బ్రేయిలులో ఎఫ్. ఓ. ఆర్.

	రు.	అ.
మిల్డు టాయిలెట్.		
విల్లింగ్‌డన్ 3 బిళ్లలు గల ప్యాకెట్లు 6 డజనులు	75	0
శాండల్‌వుడ్ ,, ,, ...	60	0
జేపదబ్బు ,, ,, ...	54	0
శాండల్‌వుడ్ బ్యాత్ లెట్	54	0
బోల్ తార్ ,, ,, ...	48	0
లవెండర్ ,, ,, ...	54	0
రోజ్ సబ్బు ,, ,, ...	48	8
ఫ్యామిలీ సోప్ ,, ,, ...	30	0
మిరియేచుక్ శాండల్ 4 గ్రోసుల బిళ్లలు	48	0
షేవింగ్ సోప్.		
షేవింగ్ స్టిక్ జేక్‌లైట్ ట్యూబులు 1 గ్రోసు	75	0
(షేవింగ్ స్టిక్ రీఫిల్స్ - అట్టల కార్టన్ 1 గ్రోసు)	60	0
షేవింగ్ సోప్ - కొయ్యపెట్టెలు 8 డజనులు.	32	0
గొప్పలరు రీఫిల్స్ 8 డజనులు.	18	0
షాంపూ సోప్.		
సెంటెడ్ శాండల్ - జర్మెనా వగైరా 4 బ్రోలు సీసాలు. 144	66	0
పటాల్ (అర్ మిల్డు) 672 బిళ్లలు.	45	0
,, ఫ్లేసులు 1 హండ్రెడ్ వేలు.	52	0
నీమ్ సోప్ - 6 డజనులు. 6 బ్రోలు ప్యాకెట్లు (వాజాకు వస్త్రములకు)	24	0
డెంటి ఫ్రయిస్.		
కేరళ డెంటి ఫ్రయిస్ - జేక్‌లైట్ ట్యూబులు 1 గ్రోసు	80	0
,, రీఫిల్స్ అట్ట కార్టన్ 1 గ్రోసు	45	0

కుటుంబ సబ్బులు. ఇన్‌స్టిట్యూట్ నుండి సరిగా మద్రాసు రాజధాని యు పరిసరముల సంస్థానములలో యే స్టేషనునకైనను గుడ్సు బ్రేయిలులో ఎఫ్. ఓ. ఆర్.

వాష్‌బెల్ - 144 చిన్న జంటబిళ్లల కేసు 1 (చుట్టలవి) కి	34	0
,, ,, (చుట్టలవి)	37	8
,, 144 పెద్ద జంటబిళ్లల కేసు 1 (చుట్టలవి) కి	50	0
,, ,, (చుట్టలవి)	53	8
,, 72 బారులు గల 36 పెద్ద బారుల 1 కేసు	33	0
బోల్‌తార్ (కార్బాలిక్) 72 బారుల కేసు 1 (చుట్టలవి) కి	40	0
,, ,, (చుట్టలవి)	42	0
,, 72 జంటబిళ్లల 1 కేసు (చుట్టలవి)	30	0
,, ,, (చుట్టలవి)	32	0
దీప బ్రాండ్ సోప్ 144 బిళ్లల కేసు 1 కి ఎఫ్. ఓ. ఆర్. కాలికట్. (పాత్రములు, గచ్చు వగైరాలు కడుగుటకు)	30	0
తదితర రకములు		
చేపనూనె క్రిమిసంహారకమైన సోప్ 1 హండ్రెడ్ వెయిట్		
ప్లాంటర్లు, వ్యవసాయదారులు వగైరా వారికి	45	0
పెట్రోలు సబ్బు 1 హండ్రెడ్ వెయిట్	40	0

ఏజంట్లు, స్టాకిస్టులు పేర్కొన దిగువ వారికి వ్రాసి తెలిసికొనవచ్చును:

బిజినెస్ మేనేజర్,
కేరళ సోప్ యిన్‌స్టిట్యూట్, కాలికట్.

గాలికబుర్లు

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి

పాలెటు, పదాలు, బాడుపు కథలు, సామెతలు, పలుకుబళ్లు, నానుళ్లు, దేశీయములు, నోడికారములు, జాతివాస్తులు, చమత్కారములు, పొడుపుకథలు, పొడుపు పద్యములు, చాటుధారలు, లక్షణోదాహరణములు మొదలయిన వాటిని, భాషాసస్యపు పంటలలో ఇదివఱకు సేకరముగాక గాలికి కొట్టుకొనిపోతూ ఉండే చెదరుకు, రాలకు, పతిగగింజలను, బిచ్చగాడివై ఊళ్లూ వాళ్లూ తిరుగుతూ, ముప్పైయేళ్లముంగు నుండి యెక్కడపట్టితే అక్కడల్లా యేరుకు తెచ్చుకొంటూ ఉన్నాను. వాటిలో, నీవో కొన్ని ప్రకటించినా నమకొంటున్నాను. భారతిలో పూర్వము నేను బాలభావ అనే పేరుతో అప్పుడప్పుడు ప్రకటిస్తూ వచ్చిన వాటిని, నేను పుస్తకరూపముగా ప్రకటించవలెననుకొంటూ ఉండగానే అలికొంటూ ఎవరో ఒకరు ఎత్తిపుస్తకీకరించుకొన్నారు. శ్రీ కామేశ్వరరావుగారి 'పాతపాటలు' కాదు. ఆదివారి స్వాతిత్రమే. కడచిన ఏప్రిల్ 23 తేదీని నేను రేడియోలో ప్రసంగించిన విషయము ఆంధ్రపత్రికలో కూడా అప్పుడు ప్రకటితమయినది అంగు తెలుసా సామెత లెవరెవరో పలువురు ప్రకటించినారనీ పలుకుబళ్లూ (phrases) నానుళ్లూ ఒబ్బులు-పలుకుసుత్తులు, అనే పేళ్లతో పేర్కొనదగినవాటిని ఆంధ్రప్రజల నాలుకలమీద నాట్యమాడుతూ ఉండేవాటినిఎవరూ ప్రకటించలేదనీ, వాటిని దేశము నలుమూలలవారు సేకరించడం మంచిదనీ భాషాక్షేత్రమును సర్వే చేయవలసి ఉన్నదనీ ప్రసంగించితిని. నూరు పలుకుబళ్లనుకూడా కొన్నింటిని పేర్కొంటిని. పదిహేనేండ్లకు పూర్వము నేను "ఆనందవాహిని" అనే పత్రికలో అటువంటివాటిని కొన్నింటిని, ప్రకటించితిని. ఇంచుమించు పెలక్రింద శ్రీ నారాయణరావుగారు భాషాయజ్ఞము చేస్తూన్నట్లున్నూ, అందులకు సాధనలను సంపాదింప బూనినట్లు వాటిని అకారాది క్రమమున కూర్చుచున్నట్లున్నూ ఆంధ్రపత్రికలో వ్రాసిరి. వారి ఆంధ్రవాఙ్మయ సముద్రమును పుడిసిలింగుట కాయస్వామో అంటున్నకుంభసంభవులు వారి పరిశ్రమకు వందనములు.

వర్ణవిభాగం

నేను సేకరింపగోరినవి వారు సేకరిస్తున్న సామెతలే కావు. కడచిన జూలై నెలలో వారాయణరావుగారు నేను సేకరించిన సామెతలు తమ కియ్యవలసినదిగా కోరిరి. సరే నన్నాను. సామెతలు వారు ప్రకటిస్తూ ఉంటున్నారు. గనుక అవి అట్లే వారి పంపిస్తాను. నేను సేకరించిన పలుకుబళ్లను నానుళ్లను, లఙ్జులను, పలుకుసుత్తులను నన్నవారడుగగనూ లేదు. సేకరిస్తాననూ లేదు. గాబట్టి వానిని నేను ప్రకటించవలెననే తలస్తున్నాను. నేను వానిని అకారాదిక్రమముగా నిఘంటువుగా సేకరించిన దనుటలేగ అమరయవలె మనుష్యవర్గము, జంతువర్గము, గ్రామవర్గము, జాతివర్గము, శరీరవర్గము బాంధవర్గము, నిందావర్గము, స్వభావవర్గము, నామకర్గము, కథావర్గము, ఇత్యాది విధముల వర్గీకరించి వాటికి వాటికి సంబంధించిన పలుకుబళ్లను, ఆయావర్గములో నూరుస్తున్నాను. ఈ విధముగా సేకరిస్తే సమయము సులువుగా తేలుతుం దనుకొన్నాను. నేను చేస్తున్న తీరిది.

బిరుదవర్గము

పంతులు, పండితుడు, వఙ్మలు, శాస్త్రి అవధాని, భట్టు, భట్టారకుడు, భటులవు, భోస్యుడు, ఘటసాని, చౌదరి, ఒజ్జ, ఇజ్జ, ఉపాధ్యాయులు, నాయుడు, నేడు, నీడు, భోజ, భుక్త, శర్మ, వర్మ, సెట్టి, రెడ్డి, రడ్డి, కాపు, అయ్య, అయ్యవారు, అయ్యవాళ్లం గారు, రాయడు, రాయలు, రాయనింగారు, రాయలవారు, అరసు, అన్న, అప్పగ్రామణి, లింగము, సాహెబు, భక్తుడు, బత్తుడు, శ్రేష్ఠి, అయ్యరు, గురుకులు, దాసహంపీరుడు, నాయకుడు, వస్తాదు, బంట, బంట్రోతు, రౌతు, రావుత్తుడు, రాహుత్తుడు, విద్వాంసుడు, శిరోమణి, రాజు, మహరాజు, సామంతుడు, చక్రవర్తి, సార్వభౌముడు, ప్రభువు, లెంక, నట్టువు, నట్టువోజ, నట్టువోజు, వాగ్గేయకారుడు, బయకారుడు, కారుడు, అడు, రావు, జీ, జియ్య, జియ్యరు, సింగు, గారు, లుంగారు, నింగారు, బహద్దరు, దొర, పేరు, వేలందు, జమీందారు, ముఖ్యసాదారు, జాగీరుదారు, దేశపాండ్యా అగ్రహారికుడు, స్వామి, భట్టరు, భారతి, సరస్వతి, సాహుకారు, ఉ, ఉలు, మంత్రి, ప్రెగ్గడ, శర్మ, సోమయాజి, చయనులు, దీక్షితులు, పాకయాజి, భోట్లు, ఆరాధ్యుడ, దేవర, గౌడు, లాలా, బాబు, గౌండ, నెంతలియారు, భాగవతాలు, ఓజ్, దస్తు, యాజి, పిళ్ల, బోయ, తలారి, సాహు, సాహిణి, పాత్రుడు, సుపాత్రుడు, గజపతి, జగపతి, అండి, ఆండారి, సన్యాసి, వైరాగి, దిగంబరి, ముని, యతి, యోగి, భోగి, గురువు, ఆచారి, ఆచార్యుడు, దుబాసి, అమ్మ, తాయి, సాని, దొరసాని, దేవి, దేవి, అమ్మాయి, ఆయి, గడసాని, అక్క, అత్త, అణ్ణి, అమ్మణ్ణి, ఇ, ఉలు, అమ్మ, చిట్టి, ఇత్యాదులు.

జాతివర్గము

వంటబ్రాహ్మడు, నీళ్లబ్రాహ్మడు, బాపనకోపం, బాపనబొజ్జ, బ్రాహ్మణ్యవసాయం, శంచాంగపుబ్రాహ్మడు, బాపనపోటు, బాపనమ్మవారు, బాపనఆశ, పప్పుబ్రాహ్మడు, బాపనపాలేరుతనము, జందెపుపోగు, బ్రహ్మచారిశతమర్కటం, నకారగుడి, నిమ్నోన్నీటు, నియోగిగీటులు, వైదికచాదస్తం, వెర్రివెలనాట్లు, తెలగాణ్యపు తెలివి, తెలగాణ్యపు తెనులు, దుంపతెలగాణ్యం, చాటితెలగాణ్యం, వైదికులుబంటకు నియోగులు నీళ్లకు నియోగిత్రోత్రియం, వైదికనిత్యాగ్నికలబోటు, కరణపుబిడ్డ, ఐతే ఆపస్తంబుడు ప్రథమశాఖప్రాణఘాతకుడు, మడ్డుణస్తెలగాణ్యకః, కాసలేయం నవిశ్వసేత్, మధ్యాహ్నమాలలు, వేపారిభోజనము, వేపారివేపరూ, ద్రావిడప్రాణాయామము, వైష్ణవతెరచాటు, అయ్యంవార్లంగారినట్టిల్లు, అరసితలాటకం, అరవరవాస్యం, అరవగోర, నేగినాటిఅప్పు, రాచపాడి, రాచమర్యాద, వెలమబంతి, వెలమవేమం, కమ్మసంసారం, కమ్మనీడ, కాపుఖుద్ది, రెడ్డిరాజ్యం, రెడ్డముద్ది, కోమటిసాక్ష్యం, కోమటిసరసం, కోమటిసంగీతం, నంబివైద్యం, తంబళజ్ఞానం, కోమటిపిటికి, కోమటిత్యాగం, కోమటిల్లు, కుక్కుశాపం, కొమ్మరిపడుచు, కొమ్మరాటు, వెట్టోళ్లు, పాతానివైష్ణవ, గాతానినీతులు, ముష్టయింతంబాసలేకపడం, పాలిజాండ్రసభామధ్యే సాతానికి పండితేయుతే, భోగంమెడుసు, చికిలింతైశ్వర్యరుకంసాలిపాయులు, కంసాలిమతము, పంచాణం (నసమ్)వారు, ఒడ్డమంగలి, శూద్రసమారాధన, పనిలేని మంగలి కథగా ఉంది. తిరుపతిమంగలి, భట్టుపాగా, వాకలిమడతలు, కంసాలిదుల్లి, నూదిగమల్లి, మాలసేత, మాలనూలు, బెస్తల్లో కెట్టల్లి బ్రాహ్మడు, ఎట్టికోమటి, బాపఅక్కమ్మ, కోమటక్కమ్మ, కంచరగాడిద, వేయిర్లపూజారి, ఇష్టోవాళ్లనా, యావజ్జీవం భూపోస్యామి ఇత్యాదులు

అవయవవర్గము

(కాయలు)తలకాయ, బుర్రకాయ, పందికాయ, మెడకాయ, మొట్టికాయ, కెంపకాయ, మొలకాయ, పొట్టకాయ, చెమకాయ, పురుపుటికాయ, కాయకస్సు, తిపందు పగిలింది, మెడజీలాలు, మెడలులాగున్నది, పెన్నుపానువిరిగింది, చెంపకలిండి, జవసత్తు వలుడిగినవి. కాలుసాగింపేలుమణిది లెక్కపెట్టిచెప్పు, చేలువంకీరు, ముక్కోపము, పుప్పిపల్లు, గొప్పల్లు, చిట్టిపెంట్రుకలు, ఎడుబురోమ్ము, కడపుగొప్పి, కాళ్లతీపు, మడమశూలు, మీద మెలివేసినాడు, మీసంగుద్విజాడు, కాలుద్విక్కజ్జాకొచ్చినాడు, కాలిపుల, జబ్బుపడినాడు, జబ్బుకజూరలాడిరి, చెవిలోచీమ, పెర్గుత్తిక, గువ్వగుత్తిక, కుత్తికంటు, కుల బ్రాలు, నేసకొప్పు, రొమ్ముదిరచుపు తిరుతాడు, బుజాలుమూడయినవి, మూడోహస్తం ఉంది, ముడ్డిపురురుతేదు, ముక్కుమణగిన్నాడు, ఉగ్గపోట్లు పొడిచాడు, చీలమడలు, పక్కబలిమి, డొక్కశుద్ధి, గొంతునొప్పి చెవిపోటు, చాచవఅచినాడు, చాదదిన్నాడు, తెగదిన్నాడు, (తెగప్రయోగము) కాప్పు, చంకలోబిడ్డ, ఇంటిబిడ్డ, నిక్కిలిగి పండుకొన్నాడు, మూడంకపేళాడు, కడుపులో నీళ్లు కదలకుండా వచ్చినాయి గల్లికజ్జాలు, చెట్టాపట్టాలు పట్టుకువచ్చాగు సెలవిచ్చాడు వవ్వు, తలమూద, కేలనాడు, మూడు, (డు) పట్టు, నసాళంఅంటింది. బుర్రగుజ్జు, బుజాలుకలుపుకొన్నారు, ఆయో చెవినిపడకుండా, కడిపెడుబిడ్డలు, చెవికొణికి, మోచెయ్యి, మణికట్టు, మోచెయ్యి, మీగాలు, చేయాడేదు, నోరాడలేదు, చేతాగాగు వాతాగాడు, పట్టపగ్గాలు లేవు, కొళుకుడుపు పట్టుకున్నాను, నీరుమోసుకుంది, ఒళ్లు నీరువట్టింద ఈచకొళ్లుపడ్డవి. ఊదపొట్ట, బరికితల, పట్టకొన్నవిదేతులుగావిని కొళ్లు, కంటికి మంటి యేకథారగా ఏడ్చాడు, కొంటిగజ్జి, కొంటిగీత, ఏనుగజ్జి, లోదోష, మీగడుపు, కంటవత్తివేసుకొన్నాడు, లోగడుపు, పెగడుపు, పరగడుపు, అకటిగడుపు. నిండిగడుపు, ఆడుపుమంట, బోడిలకుబొడ్డు, మల్లెలు, బోడిపెద్దమ్మ, బోడిమండ, కంటినలసు, కొలిమిలు, ఒంటోళ్లసరి గాలేదు, బట్టతల, బుట్టతల, బానకడుపు, ముడ్డిమంట, కడుపుతీపు, కడుపుకోత, లేగడుపు, గుండెపోటు, గుండెంజు, చెన్నుపోట, చనకుదురు, కంటిపోటు, పంటిపోటు, చెవిపోటు, పీనస, కర్ణకఠోరంగాఉంది, కొటికకొళ్లు సాచుకున్నాడు, ఉక్కిరిపు, బుగ్గపోట్లు, ఒంటిమీద నలపిపెట్టకు, కడుపునిండా అన్నం కంటినిండానిద్ర ఎఱగదు, తొండపాశము, బుగ్గబూరలు, నిలువుజీతము, పట్టపంట, కడుపుపండింది, తెల్లనోరు, పీకసన్నం, కడతల, (కణతె) పణతెల, (పణక) పడతల, పంతుల, ముందల, ముచ్చిలిగుంట, నిడుపంబుక పట్టినాడు, పంటిపుళి కొరుతున్నది, చెవినులివి, నోటిచాల్లు, చొల్లునోటివాడు, నోటిత్రేసుడు, చెంపమీంది, పైటఉన్నది, పలుపలుఉన్నది, చెంబు పట్టుకువెళ్లింది, కొండికిబట్టింది, ఒకటికివట్టింది, బిడ్డకుట్టు సూకరాలు, మూడుకొళ్లముడలి, పైలాపచ్చీస్, పాలపొంగువయసు, మూనూరుమీసాలు, కోతిమీసాలు, మగచెంపలు, గూముడి, గూముడి, చెంపకొప్పు, జారుముడి, ముచ్చటముడి, కొండిసిగ, బుర్రమీసాలు, గడ్డము, పాయగిడ్డము, తీపుకొళ్లు, కొళ్లగాళ్లు, తలనువకలు, వక్కిలిగిలి, మానసులోనవను, పాయపడును, బుగ్గపోట్లు, కీపువిలిగేటట్లు మోకాడు, పొట్టపగిలేలాగు కవ్వాడు; పదహారుపళ్లుపైకిపడ్డవి, పొట్టకోసినా అక్షరంయుక్కలేదు, నల్లదిబ్బ, చనుమర, చనుబాలు, పలుగురుపు, చనుకురుపు, పెడకంతి, అక్కుకొట్టు, రొమ్ము లకుంపటి, అంగటిమల్లు, గుండెతాళ్ళు, పండెబట్టెం, అొమ్ముగూటం, గొంతుకోగ, కొండనాలిక, తొడపాము, చేతికి పుండు పుట్టింది, నీరుచుఱుకు, రాచపుండు, మవపిచ్చి, కంటిఅద్దము, కళ్లజోడు, ముక్కద్దం, సులోచనాలతోడు, చెవిలోరికాదు, చెవిలోఊదాడు, రామాకృష్ణా అంటాడు, చీము, క్రీవను వదిలింది ఇత్యాదులు.

జంతువర్గము

కోడిహుత, కోడినిద్ర, కోడికెక్కరింపు, కోడిపనుకు, తక్కమూగిపింద, దాలినుంటపక్క, పుంజుజాతి పట్టింది, కుక్కబుద్ధి, కుక్కతోక, కుక్కవిశ్వాసము, కుక్కజట్టు, కుక్కపీకులాట, చిబుతకుక్కలలాగు, చిప్పకుక్కలు, కాట్లకుక్క, పోట్లకొడ్డ, ఊరకిచ్చికలేవ్యాం, పిచ్చికగూడు, ఆయనబంగారుపిచ్చిక, గుల్లపుదొంతుతీస్తాడు, గుల్లపుపారి నాచిద, భూలోకబ్రహ్మవర్యము, పజ్జపుచెంద్రుక, వాతీకరణము, సింహస్వప్నము, సింహమధ్యము, సింహకేశరము, సింహముఖము, సింహతలాటము, సింహగర్జనము, సింహాసనము, సింహావలోకనము, సింహము తెలుగుదేశపు జంతువుకాదు గనుక దాని పేరి పలుకుబళ్లుఅన్నీ సంస్కృతమయము లే) నక్కజిత్తులు, నక్కదురు, నక్కనుత్రొక్కవచ్చాడు, తోకతెగిన నక్కలా అరిచాడు, నక్కటక్కులు, నక్కచినకము, నక్కవేటకాడు (కథఉంది) కొంగలమల్లాడు కొండ (కథఉంది), కొంగకాళ్లు, కొంగనడక, కొంగమెడ, కొంగరెక్కలు, పిల్లికళ్లు, పిల్లిపొంచుండడం, పిల్లిపడ్డిదై దే-ఎలుక ఏదో చూచుతుంది, పిల్లిపండాలు కోరుకుంది, పిల్లిపెంట (కథఉంది) కాకిచూపు, కాకిగోల, కాకిపగ, లేడిపరుగు, చేకపోతు గాంభీర్యము, గడ్డపనపనముఖ్యమే, (కథఉంది) మేకకన్నెపులి, మేకలపు, మేకలమంద, కంచిమేక, గొర్రెలమంద, గొర్రెలకాయ, కొండగొర్రె, చింబోతు చీదర, కోతిగంతులు, కప్పిగంతులు, కోతిచేష్టలు, కోతికొమ్మచ్చులు, కోతిముడ్డి మూడి, కోతికడుపు, గాడిదకూసినా వదలదు, గాడిదకాళ్లు, గాడిదకొడుకు, గాడిదపద్దు, (కథఉంది) మన్నదిన్నపాము, ఎద్దుకేం తెలుసు రా ఆలుకులరుచి, గాడిదకేం తెలుసురా గందపొడివాసన, పంచకేం తెలుసురా పళ్ళివాసన; అవసరమైతే గాడిదకాళ్లయినా పట్టుకోవలెను, కాకిపిల్లకాకి ముద్దు, కాకిముక్కుకి దొండపండు, కప్పగంతులు, కప్పతెక్కెడి, కప్పలతెక్క, కప్పపరబ్రహ్మ కాకాగా, గాడిదదాలకం, గాడిదతన్నులు, గార్దభస్వరము, గాడిదపిల్లకోతికూడు, గాడిదనడక, గాడిదబరువు, డేగాలు, ఒంటెఉరువు, ఒంటెనడక, పిట్టకడుపు, పిట్టకథలు, పిట్టగూడు, పిచ్చికగూడువలె ఉంటితిలు, పిట్టపొరు, ఉడతభక్తి, కప్పదొలుసు, కప్పబోటు, బావురుకప్ప, గౌళిపలుకు, కోకిలస్వరము, కాకికోకిల చందము, కొంగముక్క, చిలుకముక్క, గరుడముక్క, కోరులకిచకిచ, కోడిగ, ఎండలో నట్టు ఎండడిక్కట్లు మాడినాము, పందిపెంట, పందిబురద, పందినడక, పందికిమల్లే బలిసిఉన్నాడు, పంగొవ్వు, కోతికి కొబ్బరికాయి, కోతిచేష్టలు, పేతబొక్క, మిడతలదండు, సారములు, చేపన్ను, సారకన్ను, తేగరన్ను, జలగపట్ట, ఏపట్టలో ఏపాముందో, పులిమీదపుల్ర, అడుగోపులి అంటే అడుగోతోక అంటాడు గండచీమపట్టు, చలిచీమల్లే జారినాడు, చిలుకపలుకులు పలుపుతాడు, చిలుకలకొలికి, చిలుకముక్కు, చిలుక వెంబు, అంబారీపుంజు, దోసిలెర, సీమాంపెడగంట, ఏనుగుబాట, ఏనుగుకన్ను, గజచర్మం గజకచ్చపాలపోరు, గజస్నానం, గజనిమీలితం, గజనిమ్మపండు, గజయాత్ర, గజగమనం, గజాంతైశ్వర్యం, అజగజాంతరము, గజశ్రద్ధ, గజకబళ్ళు, ఏనుగుతుండమంతధార, తీతువు పిట్టరాయభారము, (కథఉంది) తుమ్మెదకొలాతి, పొగ్గుల్లో తామచిలుక, కోడికొండెక్కింది, పిట్టపాతపట్టింది, మిడతలంబట్లు దోర్యం (కథఉంది) ఇత్యాదులు.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జనవరి 4:— 1-0 x

పసరసు 1-కి (బోకు ధర)	49-8-0	
పసరసు 1-కి (చిల్లర ధర)	49-10-0	
పెట్లా బంగారు (తులం)	71-12-0	
గోల్డు మూసాతు 1-కి	71-2-0	
సీసు వెండి తులము 100-కి (రేటు)	116-0-0	
వెండి తులం 1-కి	1-3-6	

మద్రాసు & సదరన్ మహారాటా రైల్వే కంపెనీ లి॥

(ఇంగ్లాండులో స్థాపితము)

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వేమీద బెజవాడ రన్నింగ్ షెడ్డువద్ద 1944 సం॥ జనవరి 25 నుంచి 1945 మార్చి 31 వరకు బొగ్గుపని చేయుటకు కండక్లు కోరబడుచున్నవి.

సంవత్సరానికి నిర్వహింపవలసిన ఉజ్జాయింపు బొగ్గు మొత్తము 72,000 టన్నులు.

షెడ్డు — బెజవాడ

అధికారి
డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్టేషన్ సూపరింటెండెంటు, (క్లర్క్)
ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే, బెజవాడ.

పూర్వానుభవం అవసరము.

ఫారములు సదరు అధికారిగారి దగ్గర సెట్టు 1-కి రూ 1/-లు చెల్లించి తీసికొనవచ్చును. మొత్తం వాపసు యివ్వబడదు.

టెండర్లు 1944 జనవరి 17 వ తేదీ మధ్యాహ్నం గం. 12 లోపుగా దాఖలు చేసుకొనవలెను.

మద్రాసు 28-12-1943

ఆర్. డి. కె. క్లిమెనార్డు,
చీఫ్ ఆపరేటింగు సూపరింటెండెంటు.

ది ఖటావ్ మెర్కంటైల్ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ కంపెనీ లిమిటెడ్, బొంబాయి 8

K. M. 18

★ చిట్టచివర మిగిలిపోయిన ముక్కను పారవేయక క్రొత్తసబ్బుకు అతుకుడు.
★ ఎల్లప్పుడు అరియుండునట్లు గాను 501 స్పెషల్‌ను రబ్బర్ మేట్ మీదగాని, తీగె పెట్టెలోగాని యుంచుడు.
★ బట్టలను 501 స్పెషల్ సబ్బుతో పుళుకుటకు ముందు వాటిని చేడినీళ్లలో 1/2 గాన పెట్టుడు.
★ 501 స్పెషల్‌ను బట్టలకు ఎక్కువ పట్టించరాదు. కొద్దిపుగ వాడినచో స్త్రీయులు ఎక్కువ మన్నును.

టామ్ కేల్సు డిపో, మద్రాసు - నికింపబడినది

ది తాతా ఆయిల్ మిల్స్ కంపెనీ, లిమిటెడ్, తాతాపురం — బొంబాయి.

F. S. 4130

పునర్యౌవనం పొందేదెట్లా?

రెజువైన్ చికిత్సవలన యౌవ్వనం తిరిగి పొందవచ్చును. దానిని సేవించువన్నాళ్లు నిగ్రహం కల్గియుండవలెను లేకపోతే దానిని సేవించి ప్రయోజనం లేదు. మొదటిరోజునకే గొప్పగుణం కనిపిస్తుంది. రెండు బౌషధాలున్నవి ఒకటి లోపలికి పుచ్చుకుంటే. రెండవది పైపూతకు. దానిని సేవించు పూర్తి శాలానికి రెజువైన్ అని చెప్పబడును. ఈ రెండుమందుల గుణము మొదటి మోతాదుకే కనిపించును. అగ్రోగ్యవంతుడు దీనిని సేవించినచో యౌవ్వనసౌఖ్యాన్ని పూర్తిగా అనుభవించగలడు. 4(2-79)

పూర్తిమోతాదు. 5/- పోస్టేజి 0-11-0 ప్రత్యేకం.
నిగ్రహశక్తిగలవారికి మాత్రమే బౌషధముపంపబడును.

అడ్రసు:-AKSIRI DAWA KHANA,
Kalan Mahal (A P.M.) P. B. 41, DELHI.
స్టాకిస్టులు. అప్పా అండ్ కో., బైనాబజారు, మద్రాసు

స్వేచ్ఛము నిర్మలమగు ముఖలావణ్యమునకు

మార్గోసబ్బును వాడి మీ ముఖముమీద మచ్చలులేకుండ చేసికొనుడు. ఆసబ్బునుండి బయల్వెడలు క్రిమిసంహారక మగు నురుగు చర్మము పైభాగమును మ కేవలము పరిశుభ్ర పరచుటయేకాక, అది సున్నితమైన ప్రతి చర్మరంధ్రములోకి ప్రవేశించి అచటి మలినము యావత్తు పోగొట్టును. శరీరము మృదువుగాను కోమలముగాను నుండి ఎంతో హాయిగా నుండును.

మార్గోసబ్బు మాత్రమే వేపనూనెతో తయారుచేయబడును. చర్మ నిపుణులయుద్దేశ్యములో వేపనూనె శరీర మునకు చాల శ్రేష్ఠమైనది. అది మీ ముఖలావణ్యమును నిలబెట్టును.

మార్గో సబ్బు

టాయిలెట్ & మెడిసినల్, కలకత్తా కెమికల్ కంపెనీ, లిమిటెడ్

నేటి ఉత్తమ నాటికలు

వెల 1-0-0

నాటికలఎంధాలజీ. తెనుగులోఇదేమొదటిది. అన్ని బుక్షాపులలోను దొరకును

సంపాదకులు: శ్రీపాద గోపాలకృష్ణమూర్తి, ఎం. ఏ. గారు

తెనుగులో నేటివరకూ వచ్చిన తొమ్మండుగురు రచయితల ఉత్తమనాటికల సంపుటము వలయువారు పబ్లిషర్సు సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది

నాకో రబ్బర్‌వర్క్స్, కోయంబత్తూరు.

(రైల్వేలకు, యితర పరిశ్రామిక సంస్థలకు, అన్నిరకముల రబ్బరు మరియు యెబోనైట్ సామానులను సరఫరా చేయువారు.)

రేడియేటర్ హోసులు-అన్ని సైజులు-హారిక్ బల్బులు, యిండస్ట్రియల్ & యెలెక్ట్రికియనుల చేతితొడుగులు, సర్జికల్ చేతితొడుగులు, యెనీమా, స్టైత స్కోపు ట్యూబింగులు, గ్యాస్కెటైరులు, అన్నిసైజులు, అన్నిరకముల యెబోనైట్ సామానులు. ఇతర వివరములకు వ్రాసి కనుగొనవచ్చును.

ఉద్రేకము వెంబడే నిస్సత్తువ

మానవచైతన్యాన్ని అదునికజీవితం అన్నివిధాలా ఉద్వేగపరచటంవల్ల మానవుడు తన శక్తిని దుర్వ్యయపరిచి చివరకు తన "వరాలమీద జీవించటం" మొదలు పెడతాడు. అటుపైన కలిగే విపత్తు డాక్టర్లకందరికీ సుపరిచితమైనదే: ఆకలీ, శక్తి క్షీణించటమూ, ఇంద్రియవాంఛలు పన్నగిరటమూ. ఒక్కొక్కప్పుడు మానవుడు పూర్తిగా కూలిపోవటమూనూ.

త్వరలో మేలుకోండి!

మీరు మితంపాటించక మసలుతూన్నట్లయితే మీ ఆరోగ్యం సంపూర్ణంగా శిథిలమయేదాకా ఉపేక్షించక నేడే అలంబిక్ వారి నెర్వితోన్ పుచ్చుకొనటం ప్రారంభించండి. ఈ అద్భుతమైన టానిక్కు మీ నరాలకు కొత్తజీవం చేకూర్చి మీకు నూతన శక్తినిస్తుంది. అధికమైన లాభంపొంద గలందులకు నెర్వితోను పుచ్చుకునే కాలంలో మీరు మీ వ్యాపకాలను చాలవరకు తగ్గించటం మంచిది

Alembic నెర్వితోన్

విస్సత్తువను హరించి బలంచేకూర్చును

అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ, లిమిటెడ్, బరోడా.

రాయలసీమ ఆర్థికాభివృద్ధి

ప్రభుత్వమునకు రాష్ట్రసహకారమహాసభ సూచనలు

రాజంపేట సమావేశం తీర్మానాలు

రాజంపేటలో గడచినవారం శ్రీ మామిడిపూడి వెంకటరంగయ్యగారి అధ్యక్షతన జరిగిన ఆంధ్రరాష్ట్ర సహకార మహాసభలో ఆమోదింపబడిన తీర్మానాలలో ముఖ్యమైనవి ఈ దిగువ ప్రకటింపబడినవి.

శ్రీకాకుళం తుఫాను బాధితులకు సహాయము

ఇటీవల సంభవించిన తుఫానువల్ల నష్టపోయిన శ్రీకాకుళ డివిజను ప్రజలకు తన సహాయము చేయుట మానవ విధ్యుక్తధర్మముగాన రాష్ట్రములోని వివిధ సహకార సంస్థలు తమ సాముదాయిక ప్రయోజన నధి నుండి బాధితుల దుస్థితి నివారణకు విరాళములు విరివిగా నొసంగవలసినదిగా ఈ సభ వారు సహకార సంస్థలను కోరుచున్నారు

సహకార సంస్థలు

కేంద్రభూమితనఖా బ్యాంకు పాలకవర్గమునకు యెన్నుకొనబడు వ్యక్తి భాగస్వాములనుండి దక్షిణ జిల్లాలకు రెండును, మద్రాసుకు రెండును, ఆంధ్ర జిల్లాలకు రెండును - అందులో సర్కారులకు ఒకటియు రాయలసీమకు ఒకటియు స్థానములను నిర్మయించవలసినదిగా కేంద్రభూమి తనఖా బ్యాంకువారిని కోరుచున్నారు

రాష్ట్ర సహకార సంస్థల పాలకవర్గములకు యెన్నుకొనబడునట్టిగాని, నామినేట చేయబడునట్టిగాని సభ్యులలో కనీసము సగమంతైనను ఆంధ్రులకు ప్రాతినిధ్యము వచ్చునటుల ఒక కన్వెన్షను ఆయా సంస్థలలో యేర్పరచవలసినదిగా కేంద్ర సహకార సంస్థలను, ప్రభుత్వమువారిని యీ సభ వారు కోరుచున్నారు.

ఆంధ్రజిల్లాలలో నియమింపబడు సహకార ప్రభుత్వోద్యోగులను ఆంధ్రులనే నియమించవలసినదిగా ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు.

రాయలసీమ అభివృద్ధి

రాయలసీమలో తుంగభద్ర ప్రాజెక్టు, తదితర చిన్నప్రాజెక్టులు వెంటనే ప్రారంభిపజేసి రాయలసీమ హనుల ఆర్థిక జీవితాభివృద్ధికి తోడ్పడవలసినదిగా ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు.

వ్యవసాయకులకు, గృహపరిశ్రమలకు విద్యుచ్ఛక్తి స్వల్పవ్యయముతో లభించుటకును, తద్వారా పరిశ్రమాభివృద్ధి, వ్యవసాయాభివృద్ధి ఆర్థికపురోభివృద్ధి కలుగజేయుటకును ఆంధ్రదేశములో హైడ్రో యెలక్ట్రిక్ స్కీములను తగురీతిచేసి అమలపరచవలసినదిగా ప్రభుత్వమువారిని యీ సభ వారు కోరుచున్నారు.

రాయలసీమలోని సహకారసంస్థలను పునరుద్ధరించుటకు, విధానము సూచించుటకు కమిటీ నొకదానిని యేర్పాటు చేయుటకు యీ సభవారు తీర్మానించుచున్నారు. కార్యనిర్వాహకవర్గమువారు కమిటీ నేర్పాటు చేయవలెను.

చేనేత పరిశ్రమ

మిల్లు పరిశ్రమకు చేనేత పరిశ్రమకు గల పోటీని పరిశీలించి చేనేత పారిశ్రామికాభివృద్ధికి అవసరమగు నిఫార్సును చేయవలసినదని కేంద్రప్రభుత్వమువారు చేనేత పరిశ్రమ విచారణసంఘము సంవత్సరము క్రిందటనే వారి నివేదికను ప్రభుత్వమువారికి అందజేసియున్నను ప్రభుత్వమువారా నివేదికను యింతవరకును బహిరంగపరచనందులకు చింతిల్లుచూ, సాధ్యమైనంత త్వరితముగ ఆ నివేదికను బహిరంగపరచి చేనేత పరిశ్రమాభివృద్ధికి సహాయము చేయవలెనని ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు.

కీ. శే. వరదయ్యశర్మగారు

విజయనగరం, జనవరి 1:—

శ్రీ మిరపఖూరి వరదయ్యశర్మగారు ఎం ఏ మహారాజావారి కాలేజీలో ఇంగ్లీషు అసిస్టెంటు లెక్చరరుగా నుండినవారు నిన్నటి కిందట తమ వసతిగృహమునందు హృద్రోగముచేత అకస్మాత్తుగా చనిపోయిరని తెలుపుచు కంతియు విచారమగుచున్నది వీరి యయస్సు 43 సంవత్సరములు. భార్యయు యిరువురు కుమార్తెలు గలరు.

శ్రీ శ్రీ వరదయ్యశర్మగారు తీవ్రమయిన కాంగ్రెసువాదులు. నెల్లూరు స్వగ్రామం మిలిటరీ అకౌంట్సుశాఖలో ఉద్యోగము నందుండి కైదో పోయివచ్చి 1921 సహాయ నిరాకరణోద్యమ సందర్భమున రాజీనామా యిచ్చిరి తరువాత మద్రాసులో "స్వరాజ్య" ఆంగ్లపత్రికయందు పనిచేసి, పిమ్మట న్యూ ఎరిస్సా అనుఆంగ్లదినపత్రికకు సంపాదకులు - ఇద్దరు పనిచేసిరి. శాసనోల్లంఘనోద్యమమున కారాగారమునకు పోయివచ్చిరి. ఇటీవల ఆంధ్రపత్రిక సంపాదకీయవర్గమునందు కొన్నేండ్లు పనిచేసి, రెండేండ్లక్రిందట విజయనగరం కాలేజీలో చేరిరి. ఆంగ్లసాహిత్యమునందు మంచి ప్రవేశంగల్గి, పత్రికారచనయందభిలాష అనుభవంగల్గి, దేశాభిమానము మెండుగనుండి అనేక కష్టముల కోర్చిన త్యాగజీవియగు వీరి అకాలమరణమునకు ఎంతయు విచారించుచు, వీరి కుటుంబమునకు సానుభూతి తెల్పుచున్నాము. వీరి ఆత్మకు శాంతి కలుగుగాక.

నెల్లూరు కళాశాల పాతవిద్యార్థి సంఘం

నెల్లూరు, డిశంబరు 31:—

నెల్లూరు డిస్ట్రిక్టు మునసఫ్ కోర్టులో వెంకటగిరి రాజా కాలేజీ పాత విద్యార్థి పి. రాజగోపాల్ అను వతను సదరు రాజాగారి హైస్కూలు, కాలేజి కమిటీమీద నున్న, సదరు కళాశాల పాత విద్యార్థి సంఘము మీద నున్న దావా చేసినారు. పాత విద్యార్థి సంఘము 2-1-44 తేదీన జరగబోవు ఏన్నికలను నిలపవలసినట్లున్ను, కోర్టువారు ఇకమీద చేయబోవు ఉత్తర్వుమేరకు బద్ధులు కాగలట్లున్ను, కమిటీవారు వారి రూల్సును ఇప్పుడు సవరణ చేయకూడదనిన్ను ఇంజక్షన్ కోరియుండి కోర్టువారు పైమేరకు 30-12-43 తేదీన ఇంజక్షన్ వుత్తర్వు చేసిరి

వాదితరపున అడ్వకేటు ఎస్. ఎస్. కిష్ణమూర్తిగారు వాదించిరి.

మైసూరు రాష్ట్రీయ వైశ్య యువజనమహాసభ

మదనపల్లి, జనవరి 3:—

వైశ్యమహాసభ 5, 6, 7 తేదీలలో చింతామణి పట్టణమున జరుపుటకు చక్కని ఏర్పాట్లు చేయబడినవి. సభాసమావేశమునకు విశాలమైన అలంకరింపబడిన మంటపమును నిర్మించినారు. దానికి విద్యుద్దీపములు, మెగ్రోఫోను, లౌడ్ స్పీకర్లు అమర్చినారు. స్త్రీలకు పురుషులకు ప్రత్యేకపుబసలు, మిగతా సౌకర్యములు సమాజసంఘమువారు చేయించినారు అధ్యక్షుని ఇతరులను మెరవణి చేయుటకై ఏర్పాటు చేయనున్నారు. సుమారు 2000 మంది వైశ్యులు రాగలరని ఊహించబడుచున్నది.

గోదావరి పుష్కర సేవాసంఘము

నాయకత్వము విషయమై వివాదము

రాజమహేంద్రవరం పౌరులసభ

రాజమహేంద్రవరము, డిసెంబరు 31:—

ఆంధ్రమహాసభ స్టాండింగు కమిటీవారు డిసెంబరు 19 తేదిన శ్రీకాకుళము సభలో గోదావరి పుష్కరసందర్భమున ఆంధ్ర జిల్లాల సమిత్తిమీద సేవాసంఘము నొకదానిని ఏర్పాటుచేసి, శ్రీ వెన్నేటి సత్యనారాయణగారిని అసంఘమునకు కన్వీనరుగా ఏర్పాటుచేసిరి. సేవాసంఘములో యాబది మందికిపైగా సభ్యులు కలరు. అందు రాజమహేంద్రవరపట్టణప్రముఖులు 12 మందివరకు యున్నారు. అవసరమగుచో సేవాసంఘంలో యింకను సభ్యులను చేర్చుకొనుటకు సంఘము వారికి అధికార మివ్వబడినది.

ఆంధ్రమహాసభవారు చేసిన ఏర్పాటుల గురించి ఆలోచించుటకు 28 వ తేదీని బిక్కవోలులోను, 30 వ తేదీని వీరేశలింగపురమందిరములోను బహిరంగసభలు జరిగెను. 28 వ తేది సభలో చర్చలుమాత్రమే జరిగెను. ఆంధ్రమహాసభపక్షమునా, రాజమహేంద్రవరపౌరులపక్షమునా, ఉభయగోదావరి మండల పక్షమునా అను విషయమును గురించి తీవ్రముగా చర్చలు జరిగెను.

తిరిగి 30 వ తేదీని వీరేశలింగపురమందిరములో శ్రీ రావుబహద్దరు అవసరాల రామారావుగారొక తీర్మానమును ప్రవేశపెట్టిరి. సర్ విజయగారు అధ్యక్షులుగను, ఒక ఉపాధ్యక్షుడును, ఇద్దరు సంయుక్త కార్యదర్శులును, 9 మంది ఇతర సభ్యులును గల కార్యనిర్వాహక వర్గసభ యొకటి రాజమహేంద్రవరపట్టణములో జరుగు సభలో నియమింపబడవలెననియు, యీ కార్యనిర్వాహకవర్గసభకు పుష్కర ఉత్సవములను జయప్రదముగా జరుపుటకు సామ్రాజ్యమును వసూలు చేయుటకు, ఖర్చు పెట్టుటకు సర్వాధికారముండవలెననియు శ్రీ రామారావు పంతులుగారి తీర్మానము.

శ్రీమద్దూరి శివరామకృష్ణయ్యగారొక తీర్మానమును ప్రవేశపెట్టిరి. శ్రీకాకుళంలో జరిగిన ఆంధ్రమహాసభ స్టాండింగు కమిటీవారి తీర్మానమును అంగీకరించుచు గోదావరి పుష్కర సందర్భమున ఆంధ్రమహాసభవారికి సర్వవిధముల తోడ్పడుటకు రాజమహేంద్రవర పౌరులు తీర్మానించుచున్నారు అనునది శివరామ కృష్ణయ్యగారిది.

శ్రీ అవసరాల రామారావు పంతులుగారి తీర్మానమునకు పదిమంది అనుకూలముగా వోటుచేసిరి. శ్రీమద్దూరి శివరామ కృష్ణయ్యగారి తీర్మానమునకు ముగ్గురు మాత్రమే అనుకూలముగా వోటుచేసిరి. అందుచే శ్రీ రామారావుగారి తీర్మానము నెగ్గెను. సభకు హాజరయినవారు పాతికమంది.

కడప. గోదావరిజిల్లా బోర్డులు

తూర్పు గోదావరి, కడపజిల్లాబోర్డుల సభ్యుల కాలపరిమితి 1944 జనవరి 26 తో ముగియవలసియున్నది. కాని నవంబరు 1-వ తేదీవరకు వారు సభ్యులుగ నుండవచ్చునని ప్రభుత్వంవారు ప్రకటించిరి.

నిల్వచేయడానికి అన్నిటికన్నా భద్రమయిన పద్ధతి

యుద్ధం ముగియగానే, మీరు బోగుచేసిన ధనం నష్టమయ్యేటట్లుంటే, మీరు యిప్పుడు కూడ పెట్టుబడుల ప్రయోజనమేమి? మీరు నిల్వచేసిన ధనాన్ని బంగారం, నెండి, నగలు తయారయిన సామానులు - వీటిమీద పెట్టుబడి పెట్టినట్లయితే నష్టమే జరగవచ్చు. ఈ వస్తువుల హెచ్చు గిరలు నేటికుండే మామూలుకు పడిపోదగ్గి అప్పుడు మీరు నిల్వచేసిన ధనం ఎక్కువవుంటుంది?

రెండవ ప్రపంచ యుద్ధసమయంలో విలువగల లోహాలనూ, ఆస్తిని - దాని విలువ గమనించకుండా - గుడ్డిగా నమ్మడంవల్ల రెండు భాగ్యం పోగొట్టుకొంటారనే విషయం గ్రహించడం ముఖ్యం మీరు ఇలుకుంటిదానిలో చిక్కుకోవద్దు! మిగతా వున్న డబ్బును మీరు నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లమీద పెట్టండి; ఒక్కొక్కదాని ఖరీదు రూ 10 లు, కాని, 12 ఏళ్ల తర్వాత దాని ఖరీదు పూచీగా రూ 15 లు. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లను మొదట మూడేళ్ల తర్వాత ఎప్పుడయినా రొక్కంగా మార్చుకోవచ్చు ఈ సర్టిఫికెట్లపైన ఇన్‌కంటాక్సు లేదు గ్రహి పెట్టుబడిదారున్నూ రూ 5,000/- లకు మించకుండా ఈ సర్టిఫికెట్లను కొనవచ్చును

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లమీద పెట్టుబడి పెట్టిన ధనం

అన్ని విధాలా భద్రంగా వుంటుంది.

రిజిస్ట్రేషన్ - వెలివిగల ముందుజాగ్రత

అస్సాం, బెంగాల్, బీహార్, ఒరిస్సా, మద్రాసు రాష్ట్రాలలో నివసించేవారి సౌకర్యంకోసం, లిస్బోలో యు పి పోస్టుమాస్టర్ జెనరల్ అధికారం క్రింద ఒక సెంట్రల్ రిజిస్ట్రేషన్ ఆఫీసు తెరవబడ్డది. దీనిలో, డిపెన్స్ సేవింగ్స్ సర్టిఫికెట్లు, పోస్టాఫీసు క్యాష్ సర్టిఫికెట్లు, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లు కలవారు తమ సర్టిఫికెట్లను ఉచితంగా రిజిస్టరు చేయించుకోవచ్చు. ఇందువల్ల, ఒకవేళ సర్టిఫికెట్లు పోయినా, నాశనం చేయబడినా, తమ హక్కును సులభంగా నిరూపించుకోవచ్చు. పూర్తి వివరాలు మీ ఊరి పోస్టాఫీసులో తెలుసుకోండి

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్లను సేవింగ్స్ బ్యాంక్ వున్న ఏ పోస్టాఫీసులోనైనా కొనవచ్చు.

CPU 415

కుష్ఠు, బొల్లివ, గైరా

మేహమచ్చలు, సెగ, సవాయువ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్వాలిటీలాను ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

గనోక్వెల్ అన్ని నెగలకు అన్ని చోట్ల దొరకును.

పాలసుగంధితైలం

పవామేహము, మేహ పొడలు, మచ్చలు, దర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండించుటలో సర్వాయుధర. 20 తు॥ డబ్బి రు 1-12-0. ఫి. పి. రు 0-9-0.

పి. శి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

లివర్‌జన్

లివరు వ్యాధులన్నిటికి

లివర్‌జన్ తయారుచేయు విధానము ఏళ్లతరబడి ఓపికతో పరిశోధన, జాగ్రత్తగా రోగులపైన ప్రయోగించుట జరిగిన పిమ్మట లోపరహితముగా చేయబడినది. తరతరాలుగా లివరుకు బలమునిచ్చుటకు శ్రేష్ఠమయినవిగా నిర్ణయించబడిన దేశీయ ఓషధులను, బి. పి. లో లివరుకు ఉత్తేజము నిచ్చునట్టివియు పిత్తరసమును బయటు వెడలించునట్టివియు అయిన మంగులను శాస్త్రీయముగ చేర్చుటవలన అన్నివిధములయిన లివరు జబ్బులను పోగొట్టు ఈ అమోఘ ఔషధము తయారయినది. లివర్‌జన్ మలబద్ధకమును పోగొట్టును; జీర్ణశక్తిని బాగా వృద్ధిచేయును; లివరుయొక్క ఒత్తిడిని తగ్గించును.

స్టాండర్డ్

పార్మసూటికల్ వర్క్స్ లిమిటెడ్, కలకత్తా.

SPK. 24 TG.

స్టాండర్డు ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, డిపో, 114, సైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.

న్యూ యేషియాటిక్సు

అభివృద్ధి గమనము

కేవలము జీవితభీమాలోని అంకెలు చెప్పకయే చెప్పుచున్నవి.

1934	- రు	15,00,000
1938	- రు	41,74,000
1942	- రు	60,00,000
1943	- రు	ఒక కోటి వైగా

ఈ మహత్తరమైన సాధనకు మా పాలిసీహోల్డర్లకు, సిబ్బందివారికి, ఇతర శ్రేయోభిలాషులకు మా మనఃపూర్వకమగు కృతజ్ఞతను వెల్లడించుచున్నాము.

జీవితము, అగ్ని, మోటారు, నౌకా, తదితర భీమావిషయములలో ప్రజలకు సేవచేయుటకు సర్వకాల సర్వావస్థలయందు సంసిద్ధులమై యున్నాము.

న్యూ యేషియాటిక్ ఇన్‌స్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

హెడ్ ఆఫీసు	మద్రాసు బ్రాంచి	చీఫ్ యేజంట్లు.
న్యూ ఢిల్లీ.	289, లింగచెట్టి వీధి.	తోలేటి రామారావు, బెజవాడ.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St, Madras.